# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




## ఏపీలో 8,99,895 సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్

-లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.


లోపలి పేజీలో



విజయవాడ | సంపుటి:13 | సంచిక:200 | శనివారం | డిసెంబర్ 14, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# పోలీస్ అంటే.. ఇదేనా..?

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేం దుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు.శాంతిభద్రతలను కాపాడ టం, పౌరులను, వారి ఆస్తులను రక్షించడం, నేరాలను నిరోధించడం, దర్యాప్తు చేయడం, వారి అధికార పరిధిలో చట్టాలు, నిబంధనలను అమలు చేయడం వంటివి పోలీసుల బాధ్యత.

వారు స్థానిక, ప్రాంతీయ లేదా జాతీయ పోలీసు బలగాలు వంటి ప్రభుత్వ సంస్థలు లేదా విభాగాల కోసం పని చేస్తారు, పోలీసు అధికారులు సాధారణంగా ఆత్మరక్షణ, తుపాకీలను ఉపయోగించడం, అరెస్టు విధానాలు, ట్రాఫిక్ నియంత్రణ, గుంపు నియంత్రణ, అత్యవసర ప్రతిస్పందన, ప్రథమ చికిత్స వంటి వివిధ నైపుణ్యాలలో శిక్షణ పొందుతారు.భద్రతను పరిశీలిస్తున్న పోలీస్వారి విధుల్లో తరచుగా కేటాయించిన ప్రాంతాలలో పెట్రోలింగ్, అత్యవసర కాల్‌లు, సంఘటనలకు ప్రతిస్పందించడం, నేరాలను పరిశోధించడం, అనుమానితు లను ఇంటర్వ్యూ చేయడం, సాక్ష్యాలను సేకరించడం, అరెస్టులు చేయడం, కోర్టులో సాక్ష్యమివ్వడం, ఇతర చట్టాన్ని అమలు చేసే సంస్థలు, సిబ్బందితో కలిసి పనిచేయడం వంటివి ఉంటాయి. పోలీసులు భారత రాజ్యాంగానికి నమ్మకమైన విధేయతను కలిగి ఉండాలి.అది హామీ ఇచ్చిన పౌరుల హక్కులను గౌరవించాలి సమర్థించాలి.సక్రమంగా రూపొందించబ డిన ఏ చట్టం యొక్క ఔచిత్యాన్ని లేదా అవసరాన్ని పోలీసులు ప్రశ్నించకూడదు. దయ, ద్వేషం లేదా ప్రతీకారానికి భయపడ కుండా, చట్టాన్ని పటిష్టంగా, నిష్పక్షపా తంగా అమలు చేయాలి.కానీ ఇక్కడ కొంతమంది తప్పుడు,నిర్లక్ష్య అధికారులు వల్ల నీతి లేని పనులు జరుగుతున్నా నియంత్రించలేక పోతున్నారు.పోలీసులు తమ అధికారాలు విధుల పరిమితులను గుర్తించి గౌరవించాలి.


మిగతా 2లో


-ప్రజలంటే అంత చులకనగా చూస్తారా..
-మరి ఫ్రెండ్లీ పోలీస్ అంటే అర్థమేమిటీ
-మీకు ఆమ్యామ్య ఇచ్చేవారేనా ఫ్రెండ్స్
-పచ్చనోటు ఇస్తే అంతా ఫ్రెండ్లీ నే. .
-పరువుపోతుంది అంటే పట్టదు
-మీ పరువుకోసం మాత్రం ప్రాకులాడు తారా..
-మీ వ్యవస్థ కు ఇబ్బంది అయితే చట్టాలు గుర్తొస్తాయా
-ఆడపిల్ల మానం పోతుందుంటే ఆకతాయిగా ఉంటారా ..
-మగవాడి పరువుపో తున్నా పట్టించు కోరులే..
-పలుకుబడి ఉంటే అబ్బో వీరి వేషాలు మాములు కాదులే ..
-వారికి నచ్చితే క్రిమినల్స్ తో కూడా కూర్చోబెట్టి రాజీ జేస్తారు...
-సీపీ,sp, ఏసీపీ లు చెప్పినా ఆ సొల్లు లే అంటారనుకో..
-స్పందనకు స్పందించే వారు కొందరే ...
-ఆ కొందరి వల్లే కొన్ని సంఘటనలు జరుగుతున్నా యనుకో ..
-ఇంకొందరి వల్ల చంపుకు చస్తున్నార నుకో..
-వీరు మారరు... వారు ఆగరు...

## రైతన్నల తొలి పోరాటం విజయవంతమైంది

రైతులకు తోడుగా నిలిచిన వైసీపీ శ్రేణులను అభినందిస్తున్నానంటూ జగన్ ట్వీట్



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

కూటమి ప్రభుత్వ దగా పాలనపై రైతన్నల తొలి పోరాటం విజయవంతమైంది అంటూ వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియాలో స్పందించారు. చంద్రబాబు చేస్తున్న మోసా లను నిలదీస్తూ, అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతులు ఇవాళ రోడ్డెక్కారని వెల్లడించారు. రైతులకు తోడుగా నిలిచిన వైసీపీ కార్యకర్తలు, నేతలకు అభినందనలు తెలుపుతున్నానని జగన్ ట్వీట్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో పార్టీ నేతల అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. కేవలం ఆరు నెలల పాలనకే చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు నేటి కార్యక్రమం అద్దంపట్టిందని స్పష్టం చేశారు. రైతన్నల ఆందోళనలను అడ్డుకోవడానికి చంద్రబాబు పోలీసులను ఉపయోగించుకుని పార్టీ నేతలపై, రైతులపై గృహ నిర్బంధాలకు దిగారని జగన్ ఆరోపించారు. అయితే ఈ బెదిరింపులకు వారు ఎక్కడా వెనకడుగు వేయకుండా తమ డిమాండ్లు వినిపించడం హర్షణీయమని పేర్కొన్నారు. "రైతులకు ప్రతి ఏటా రూ.20 వేల పెట్టుబడి సాయం ఇస్తామని హామీ ఇచ్చారు... ఆ హామీని ఎందుకు అమలు చేయడంలేదని రైతులు ప్రశ్నించడం తప్పా చంద్రబాబు గారూ! ధాన్యం కొనుగోళ్లను మిల్లర్లకు, మధ్యవర్తులకు అప్పగించడంతో ప్రతి బస్తాకు రూ.300 నుంచి రూ.400 నష్టపోతున్నామని రైతులు నిలదీయడం తప్పా? పంటకు కనీస మద్దతు ధర అడగడం నేరమా? ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి తమపై అదనపు భారం మోపుతున్నారని రైతులు నిలదీయడం తప్పా? వారు తమ డిమాండ్లకు సంబంధించిన పత్రా లు కలెక్టర్లకు అందజేయకూడదా? తీవ్రంగా నష్టపోతున్నా రైతులు ఇలా చేయకూడదని అడ్డుపడడం చంద్రబాబు రాక్షస మనస్తత్వా నికి నిదర్శనం. రైతుల తరపున వైసీపీ పోరా టం కొనసాగిస్తుంది" ని జగన్ స్పష్టం చేశారు.

-తెలుగు జాతిని అగ్రపథాన నిలపడమే ఏకైక లక్ష్యం
-రాష్ట్ర జాతీయ ఉత్పత్తి 2.4 ట్రిలియన్ డాలర్లు..
-తలసరి ఆదాయం 42 వేల డాలర్లు.. 2047 నాటికి లక్ష్యాలు
-అగ్రిటెక్ విధానాలతో రైతులకు న్యాయం చేస్తాం
-పరిశ్రమలు ఎక్కడొచ్చినా భాగస్వాములుగా స్థానిక రైతులు
-క్లీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దాలని సంకల్పం
-విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు
-అధికారం-అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి
-175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు
-రేపటి నుంచి ఆంధ్రా వ్యాలీ ఓ సక్సెస్ స్టోరీ అవుతుంది
-సంకల్ప సిద్ధికి ప్రజలంతా చేతులు కలపాలి
-రాష్ట్రాభివృద్ధికి సుస్థిర ప్రభుత్వం అవసరం
-విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి చంద్రాబాబు




2




# రాష్ట్రం దిశ దశ మార్చేందుకే.. 'స్వర్ణాంధ్ర-2047'

స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నారా లోకేశ్

-రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం
-వ్యవస్థల బలోపేతంతో ప్రజలకు మేలు జరుగుతుంది
-భవిష్యత్ ను అంచనా వేయడంలో సీఎం చంద్రబాబు దూరదృష్టి అద్భుతం
-గత ప్రభుత్వం చేసిన దుబారా ఖర్చులతో ప్రజా ఖజానా విచ్ఛిన్నం
-ప్రజలు అన్నీ గమనిస్తారు... సరైన సమయంలో సరైన తీర్పు ఇస్తారు
-శక్తి, సంపద, సమగ్రాభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం
-స్వర్ణ ఆంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్ సీఎం మార్క్
-ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్





2


## వికసిత భారత్ లో ఏపీ మొదటి స్థానంలో నిలవాలి

## లోక్‌సభలో ప్రియాంక తొలి ప్రసంగం

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నాయకురాలు, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా ఈరోజు లోక్‌సభలో తొలిసారిగా ప్రసంగించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సంద ర్భంగా శుక్రవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చ పెట్టారు. ఈ చర్చలో భాగంగా ప్రియాంక ప్రసంగిం చారు. కాగా, ప్రియాంక గాంధీ ఇటీవల జరిగిన వయనాడ్ ఉప ఎన్నికల్లో నాలుగు లక్షల మెజార్టీతో గెలుపొం దారు. తన సోదరుడు రాహుల్ ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రారుబరేలీ స్థానాల నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే ఒక స్థానానికే ప్రాతినిధ్యం వహించాల్సి రావడంతో.. వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దీంతో వయనాడ్ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. తాజాగా జరిగిన ఉప ఎన్నికలో ప్రియాంక భారీ మెజార్టీతో గెలుపొందింది. ఎంపీగా పార్లమెంటులో అడుగుపెట్టిన తర్వాత... ప్రియాంక అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రతిపక్షాలు పార్లమెంటు వెలుపల చేసే నిరసనల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు.




## 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ జరగాలి : ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్: జమిలి ఎన్నికలకు సంబంధించి 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా దీనిపై స్పందించారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'జమ్ముకశ్మీర్ స్వయం ప్రతిపత్తికి సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు మాదిరిగా.. 'వన్ నేషన్... వన్ ఎలక్షన్ బిల్లు చర్చ జరగకూడదు. ఇంకా ఈ బిల్లు పార్లమెంటు ముందుకు రాలేదు. సభలో ప్రవేశపెడితే.. ఈ బిల్లుపై బహిరంగంగా చర్చించాలి' అని ఆయన అన్నారు.కాగా, తమ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఎంపీలతో ఈ బిల్లు గురించి చర్చిస్తామని, పార్లమెంట్‌లో ఈ బిల్లుపై ఎలా ఓటు వేయాలో వారికి చెబుతామని ఒమర్ అన్నారు.



## బంగాళాఖాతంలో ఎల్లుండి మరో అల్పపీడనం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

బంగాళాఖాతంలో ఎల్లుండి (డిసెంబరు 15) మరో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని, ఇది ఎల్లుం డికి అల్పపీడనంగా బలపడుతుందని వివరించింది. ఇది అల్పపీడనంగా మారాక, తదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తమిళనాడు తీరానికి చేరువగా వస్తుందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది.

ప్రజాభూమి

## అన్నదాతలకు అండగా వైఎస్ఆర్ తోడుగా

ప్రజాభూమి పలాస:
జగనన్న పిలుపుమేరకు రైతన్నలకు మద్దతుగా శ్రీకాకుళం జిల్లాలో "అన్నదాతకు అండగా వైస్సార్సీపీ తోడుగా" కార్యక్రమం లో జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు సిదిరి అప్పలరాజు నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వరకూ రైతులతో కలిసి ర్యాలీ చేశారు.



# పోలీస్ అంటే..ఇదేనా..?

మొదటిపేజీ తరువాయి

న్యాయవ్యవస్థ యొక్క విధులను అక్రమించకూడదు వ్యక్తులపై ప్రతీకారం తీర్చుకోవడానికి దోషులను శిక్షించడానికి కేసులపై తీర్పులో కూర్చోకూడదు.చట్టాన్ని పాటించడంలో, క్రమాన్ని కాపాడుకోవడంలో, పోలీసు లు ఆచరణ సాధ్యమైనంత వరకు, ఒప్పించడం, సలహాలు సూచనలు , హెచ్చరిక పద్ధతులను ఉపయోగించాలి. బలప్రయోగం అనివార్యమైనప్పుడు, పరిస్థితులలో అవసరమైన కనీస శక్తిని మాత్రమే ఉపయోగించాలి.అయితే ఇక్కడ చెప్పబడుతున్న విదంగా కొంతమంది కింది స్థాయి అధికారులు నేరస్తులకు అండగా ఉంటూ నేరమయ సంఘటన లకు పాల్పడుతున్న వారికి అండగా లేక పోయినా అలసత్వం వహించడం వలన శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుంది. నేరాన్ని నిరోధించడం పోలీసుల ప్రధాన కర్తవ్యం,. వారి సామర్థ్యానికి పరీక్ష రెండూ లేకపోవడమే తప్ప వారితో వ్యవహరించడంలో పోలీసు చర్యకు కనిపించే సాక్ష్యం కాదని పోలీసులు గుర్తించాలి. ఈ రాష్ట్రంలో అనేక మంది పోలీసులు తమ కర్తవ్యాన్ని విస్మరిస్తున్నారు. సాధారణంగా ప్రతి పౌరుడిపై విధిగా నిర్వహించాల్సిన విధులపై పూర్తి సమయం శ్రద్ధ వహించడానికి సమాజ ప్రయోజనాల కోసం మరియు దాని తరపున పని చేసే ఒకే ఒక్క తేడాతో వారు ప్రజా సభ్యులని పోలీసులు గుర్తించాలి.పోలీసులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించడం అనేది ప్రజల నుంచి అందే సహకారంపై ఆధారపడి ఉంటుందని గ్రహించాలి. ఇది, వారి ప్రవర్తన, చర్యలకు ప్రజల ఆమోదాన్ని పొందడం , ప్రజల గౌరవ, విశ్వాసాన్ని సంపాదించడం, నిలుపుకోవడం వంటి వాటి సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది.పోలీసులు ఎల్లవేళలా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి పట్ల సానుభూతితో మెలగాలి. వారు ఎల్లప్పుడూ వ్యక్తిగత సేవ , స్నేహాన్ని అందించడానికి సిద్ధంగా ఉండాలి. వారి సంపద లేదా సామాజిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ అవసరమైన సహాయం అందించాలి.పోలీసులు ఎల్లప్పుడూ తమ కంటే ముందు విధులు నిర్వర్తించాలి, ప్రమాదం, అపహాస్యం లేదా అపహాస్యం ఎదురైనప్పుడు ప్రశాంతంగా ఉండాలి. ఇతరులను రక్షించడంలో తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలి.పోలీసులు ఎల్లప్పుడూ మర్యాదపూర్వకంగా మంచి మర్యాదగా ఉండాలి.అవి ఆధారపడదగినవి నిష్పక్షపాతంగా ఉండాలి; వారు గౌరవం ధైర్యం కలిగి ఉండాలి. వ్యక్తిత్వం , ప్రజల విశ్వాసాన్ని పెంపొందించుకోవాలి. అత్యున్నత క్రమం యొక్క సమగ్రత పోలీసుల ప్రతిష్టకు ప్రాథమిక ఆధారం. దీనిని గుర్తించి, పోలీసులు తమ వ్యక్తిగత జీవితాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, స్వీయ నిగ్రహాన్ని పెంపొందించుకోవాలి. వ్యక్తిగత అధికారిక జీవితంలో ఆలోచన, పనిలో నిజాయితీగా ఉండాలి, తద్వారా ప్రజలు వారిని ఆదర్శవంతమైన పౌరులుగా పరిగణించాలి. ఉన్నత స్థాయి క్రమశిక్షణ, చట్టానికి లోబడి విధులను విశ్వసనీయంగా నిర్వహించడం కమాండింగ్ ర్యాంకుల యొక్క చట్టబద్ధమైన ఆదేశాలకు అవ్యక్త విధేయత బలానికి సంపూర్ణ విధేయతతో మాత్రమే రాష్ట్రానికి తమ పూర్తి ప్రయోజనం ఉత్తమంగా ఉంటుందని పోలీసులు గుర్తించాలి. తాము స్థిరమైన శిక్షణ సంసిద్ధత స్థితిలో ఉండాలి.లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యంలో సభ్యులుగా, పోలీసులు వ్యక్తిగత పక్షపాతాలకు అతీతంగా ఎదగడానికి నిరంతరం కృషి చేయాలి.భారతీయ ప్రజలందరి మధ్య మతపరమైన, మహిళల గౌరవాన్ని కించపరిచే వెనుకబడిన భాషా, ప్రాంతీయ లేదా విభాగాలకు అతీతంగా సామరస్యాన్ని ఉమ్మడి సోదర భావాన్ని పెంపొందించాలి. పైన చెప్పబడిన అనేక నియమ నిబంధనలు ధర్మాలు ప్రాథమిక సూత్రాలు ఉన్నా ఎందుకు పాటించడం లేదో అన్నది ఆ అధికార వ్యవస్థ ను పర్యవేక్షణ చేసే పై అధికారులు పునరాలోచించాలి.సమాజంలో ఒక స్త్రీ లేదా పురుషుడు పోలీస్ స్టేషన్ మెట్లెక్కాడు అంటే ఎందుకో పరిశీలన చేయాలి. నిజా నిజాలు నిగ్గు తేల్చి న్యాయ మన్నది పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలా చేసి ఉండి ఉంటే కడప జిల్లాలో జరిగిన ఉదంతం అపగలిగే వారు కదా అలాగే ఒక వ్యక్తి స్వార్థం కోసం వందలాది మంది ని ముంచి పోలీసులనే టార్గెట్ చేస్తూ అసత్య కథనాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే పోలీసు కు నష్టం పరువు పోతుందని బైన్డోవర్ కేసులు పెట్టారు.అప్పటికి ఆ వ్యక్తి పై అనేక కేసులు నమోదు కాబడి నగర పోలీస్ కమిషనర్కు కూడా కట్టలు తెంచుకునేంత ఆగ్రహం తెప్పించే స్థాయికి నేర చరిత్ర ఉంటే మాచవరం పోలీసులు రాచ మర్యాదలు చేసి పంపారనే ప్రచారం చేసుకుంటుంటే ఇక పోలీసు వ్యవస్థ పై ప్రజలకున్న నమ్మకం సన్నగిల్లిపోదా అన్న విషయం కూడా ఆలోచన చేయలేని స్థితిలో ఉన్నారంటే సిగ్గు పడాలో అర్థం కానీ పరిస్థితి. అలా నిర్లక్ష్యం చేయడం వల్ల ఇంకొకడు దుష్ప్రచారం చేస్తూనే ఉన్నాడు. దీనిని ఏమనాలి.పోలీసులు నిర్లక్ష్యమా లేక బాధితులపై చిన్నచూపా లేక ఎదుటివారితో లోపా యకారి ఒప్పందామా లేక మరో కడప సంఘటన లాగా జరిగితే చూడాలని కోరిక ఉందా అన్నది స్పష్టంగా కనిపిస్తోందని చెప్పాలి.ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సోషియల్ మీడియా దుష్ప్రచారాలపై క్యాబినెట్ సబ్ కమిటీ కూడా వేసి చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అయినా కొంతమంది పోలీసులు నిర్లక్ష్యంగా న్యాయమన్నది నడివీధిలో అంగడి సరుకులా తయారయ్యిందని చెప్పక తప్పడంలేదు. ఇలాంటి అధికార వ్యవస్థ ఉన్నంత వరకు సామాన్యులకు అగచాట్లు తప్పదు మరి.

## వికసిత భారత్ లో ఏపీ మొదటి స్థానంలో నిలవాలి

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
స్వర్ణ ఆంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని గిరిజన గ్రామాల్లో సకాలంలో వైద్య సదుపాయం అందక, డోలీల్లో రోగులను, బాలింతలను తీసుకొచ్చే పరిస్థితి ఉండటం బాధాకరమన్నారు. ఇటీవల కలెక్టర్ల సదస్సులో రాష్ట్రంలో ఇలాంటి గ్రామాలు 2,854 ఉన్నాయని అధికారులు చెప్పారన్నారు... అక్కడ సరైన రోడ్ల సదుపాయం, వైద్య సౌకర్యాలకు దాదాపు రూ. 3 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారన్నారు. ఇంతటి కీలకమైన సమస్యను తీర్చడానికి ప్రభుత్వ ఖజానాలో తగినన్ని నిధులు లేవన్నారు. గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ కోసం రూ. 500 కోట్లు, సర్వే రాళ్లు పాతేందుకు రూ.1,200 కోట్లను దుబారా చేసిందన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం ఖర్చు చేసిన నిధులు మన దగ్గర ఉంటే కనీసం 1400 గిరిజన గ్రామాలకు రోడ్ల సదుపాయం, వైద్య సదుపాయాలు కల్పించే వీలుండేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో గిరిజన గ్రామాలకు మూడు దశల్లో రోడ్ల సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పడం ఆనందం కలిగించిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం నుంచి తిరిగి పుంజుకోవడానికి మనమంతా సమష్టిగా ముందుకు వెళ్లాలన్నారు... ఐశ్వర్యం, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ సాకారమే లక్ష్యంగా స్వర్ణ ఆంధ్ర@2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు. ట్విన్ టవర్స్ వంటి అద్భుతమైన కట్టడాలను నిర్మించడం చాలా కష్టమన్నారు. వాటిని కూల్చివేసేందుకు తీవ్రవాదులకు నిమిషాలే పట్టిందన్నారు. ఏ వ్యవస్థ అయినా, నిర్మాణాన్ని అయినా నిర్మించడం చాలా కష్టం. కూల్చేయడం తేలిక. గత ప్రభుత్వం కూల్చివేతలతో తన పాలనను మొదలుపెట్టి పూర్తిగా కూలిపోయిందన్నారు. అధికారులు వారి బలం వారే తెలుసుకోవాలన్నారు.ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు మీ శక్తిని మీరు తెలుసుకోవాలి, వ్యవస్థలను గాడిలో పెట్టే కీలకమైన శక్తి ప్రభుత్వ కార్యనిర్వాహక యంత్రాంగం దగ్గర ఉందన్నారు. దానిని తెలుసుకొని పని చేస్తే మనందరం కలలుగనే కొత్త ఆంధ్రప్రదేశ్ కచ్చితంగా సాధ్యమన్నారు. మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తే దేనికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా ఒత్తిళ్ళకు, భయాలకు అతీతంగా పనిచేయండన్నారు. మీకు కచ్చితంగా ప్రభుత్వ మద్దతు ఉంటుంది. మీరు చేసే పని ప్రజలకు మేలు చేసేది అయితే దానిని ప్రోత్సహించే బాధ్యత మేము తీసుకుంటామన్నారు. 1994 సమయంలో విజన్ 2020 అని ముఖ్యమంత్రి చెప్పినప్పుడు అపహాస్యం చేసిన వ్యక్తులే ఈరోజు సైబరాబాద్ లో స్థలాలు కొనుక్కుని ఆనందంగా ఉన్నారన్నారు. 2047 నాటికి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో తీసుకువచ్చిందే ఈ "స్వర్ణాంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్" అన్నారు. రూల్ ఆఫ్ లా బలంగా ఉండాలి.. చాలా మంది పెట్టుబడుదారులు ఇతర దేశాలకు వెళ్ళడానికి ప్రధాన కారణం అక్కడ రూల్ ఆఫ్ లా చాలా బలంగా ఉండటం. రూల్ ఆఫ్ లా అనేది బలంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే ప్రతీ ఒక్కరికి కూడా రూల్ ఆఫ్ లా సమానంగా ఉండాలి. గోవా గొప్ప పర్యటక ప్రాంతం. ఆ రాష్ట్రానికి సగం ఆదాయం పర్యటకం మీదనే వస్తోంది. మన రాష్ట్రానికి కూడా విశాలమైన తీరప్రాంతం ఉంది. గోవా కంటే అద్భుతాలు చేయగలిగే వనరులు మన దగ్గర ఉన్నాయి. రాష్ట్రానికి వచ్చే విదేశీ పర్యటకులకు రక్షణ కల్పించడం మన ప్రధాన బాధ్యత. ముఖ్యమంత్రి, నేను పరస్పరం గౌరవించుకుంటాం...గౌరవ ముఖ్య మంత్రి చంద్రబాబు నాకు ఎంతో గౌరవం ఇస్తారు. ఏ విషయంలో కూడా సంప్రదింపులు లేకుండా ముందుకు వెళ్లరు. నేను కూడా ఆయన నాయకత్వ తీరును, ఓపికను దగ్గర నుంచి గమనిస్తూ ప్రతి అంశాన్ని ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాలని భావిస్తాను. 21వ శతాబ్దంలో కూడా- నా కులం, నా వర్గం అంటే కష్టం. విభేదాలు, సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. సమస్యలు అందరికి ఉంటాయి. వాటిని శాంతియుత పంథాలో పరిష్కరించుకుందాం. ప్రతి సమస్యకు పరిష్కారం అనేది ఉంటుంది అన్నారు.

### సీఎం చంద్రబాబు గొప్ప రాజనీతిజ్ఞుడు -పయ్యావుల కేశవ్

రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర @ విజన్ 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ చేయడం చరిత్రను మలుపు తిప్పే రోజు అని అందులో మనందరం భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. స్వర్ణ ఆంధ్ర @ విజన్ 2047 డాక్యుమెంట్ రూపకల్పనలో ముఖ్య మంత్రి చంద్ర బా బు నాయుడు గంటలు, రోజులపాటు పనిచేసిన అవిశ్రాంతమైన కృషి ఉందన్నారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో ముఖ్య మంత్రి మూలకారకుడు అని అన్నారు. రాష్ట్రంలో ప్రతిఒక్కరి భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంతో ఈ డాక్యుమెంట్ను రూపొందించినట్లు చెప్పారు. దేశంలో విజన్ డాక్యుమెంట్ కు ముఖ్య మంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. అప్పట్లో విజన్ 2020 తీసుకువచ్చినప్పుడు అందరూ ఏవేవో మాట్లాడారని, నేడు వాటి ఫలితాలు హైదరాబాద్ లో కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. పరిపాలన అంటే పారిశ్రా మి కవేత్తలను తరిమి, భవనాలు కూల్చటం కాదన్నారు. విజన్ 2020 ఆలోచనల నుంచి పుట్టిందే నూతన హైదరా బాద్ అని నేడు అది విశ్వనగరంగా మారి లక్షల ఉద్యోగాలు ఐటీలో అందిస్తున్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే కాకుండా, దేశంలో ఏపీని మళ్లీ మొదటి స్థానంలో నిలబెట్టేందుకే ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఐటీ, డ్రిప్ ఇరిగేషన్ రంగాల్లో చేసిన ఆలోచనలు ఎంతో మంది జీవితాల్లో స్థిరపడేందుకు దోహదం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేపటి ఎన్నికల గురించి ఆలోచించరని కాని భవిష్యత్ తరాల గురించి ఆలోచించే రాజనీతిజ్ఞుడని తెలిపారు. ఆథోనీ శాసనసభ్యులు పార్థసారథి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర @ విజన్ 2047 డాక్యుమెంట్ ద్వారా వచ్చే 100 ఏళ్లలో ప్రజలు మెరుగైన సౌకర్యాలు పొందుతారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో విజన్ డాక్యుమెంట్ లో పెట్టిన అంశాలన్నీ నెరవేరి కలల సాకారం జరుగుతుందని విశ్వసిస్తున్నానన్నారు. ప్రజలంతా ఈ విజన్ డాక్యుమెంట్ లో భాగస్వాములు కావాలన్నారు..

## రాష్ట్రం దిశ దశ మార్చేందుకే.. 'స్వర్ణాంధ్ర-2047'

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
ఆంధ్రప్రదేశ్ దశ దిశను మార్చేలా స్వర్ణాంధ్ర – 2047 విజన్‌ను ఆవిష్కరించడం జరిగిందని, ప్రపంచంలోని తెలుగు జాతిని ఉన్నత స్థానంలో నిలపడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో బీజం పడిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తూ విజన్ డాక్యుమెంట్ తీసుకురావడం తమ అకుంఠిత దీక్షకు నిదర్శనమని అన్నారు. ఈ మహాసంకల్పంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. చారిత్రక సమావేశానికి హాజరైన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మనందరం గర్వపడే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని అన్నారు. 2047లో మనం వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరపుకుంటామని, ఆ నాటికి భారతదేశం అగ్రదేశంగా మారాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ - 2047ను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రం కూడా ఒక స్పష్టమైన లక్ష్యంతో స్వర్ణాంధ్ర-2047ను విజన్ డాక్యుమెంట్ రూపొందించుకోవడం జరిగిందన్నారు.

**విజన్-2020 స్ఫూర్తి** :తెలుగు నేల ఔనత్యానికి, తెలుగు జాతి మేధో సంపత్తికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిపెట్టిన విజన్-2020 స్ఫూర్తితో మరో గొప్ప దార్శనిక డాక్యుమెంట్ స్వర్ణాంధ్ర-2047 ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం వేదికగా జరిగింది. పది సూత్రాల వృద్ధి సోపానాలతో విలువైన విజన్ సాక్షాత్కరించింది. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి-ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశల్లో సమగ్ర సాంకేతికత మార్గదర్శక సూత్రాల నవపథం ఆవిష్కృతమైంది. ఆవిష్కరణ సభకు ముందుగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో కలిసి వివిధ రంగాల్లో సాధికారత దిశగా అడుగులు వేస్తున్న మహిళలు, విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం మేడూరు గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ మహిళా రైతును పలకరించారు. కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర - 2047 ఏవీని ప్రదర్శించారు. అనంతరం స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెం ట్‌ను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. డాక్యుమెంట్‌పై సంతకాలు చేసి, బృహత్కర కార్యాచరణకు శ్రీకారం చుట్టారు.

**స్పష్టమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నాం** : తాను 1978 నుంచి అనేక ఎన్నికల్లో పోటీచేశాను కానీ, 93 శాతం సక్సెస్ రేటు, 57 శాతం ఓటు బదిలీని 2024 ఎన్నికల్లో మాత్రమే చూశానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ సభలో అన్నారు. పవన్ కళ్యాణ్ వంటి మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. పాలన చేపట్టాక చూస్తుంటే మా ఊహలకన్న ఎక్కువ విధ్వంసం జరిగిందని తెలిసిందన్నారు. గాడితప్పిన పరిపాలనను చక్కదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని అన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం మూడువేల డాలర్ల కంటే తక్కువగా ఉందని, 2047 నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లుకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ ప్రాంతానికి వెళ్లినప్పుడల్లా మేమందరం రాళ్లు మాత్రమే చూశామని.. మీరు మాత్రం అందులో ఒక విజన్ చూశారని పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అంటుంటారని గుర్తుచేశారు. ఆ రోజు తాను అక్కడ ఒక సింగపూర్‌ను, దుబాయ్‌ను చూశానని.. న్యూయార్క్ వంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయకూడదనే ఆలోచన చేసి, ముందుకెళ్లాను అని చెప్పారు.

**ముందుచూపు వల్లే హైదరాబాద్ ముందుంది** : ఆనాడు చేసిన విజన్, పునాది కారణంగా హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే రాష్ట్రంగా తయారైందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. "1997లో 14 టాస్క్‌ఫోర్స్‌లు వేశాం. గంటల తరబడి కూర్చున్నాం. దేశంలో తొలిసారి ఓ విజన్ డాక్యుమెంట్‌ను తయారుచేశాం. విజన్-2020ను 1999, జనవరి 26న ఆవిష్కరించాం. దాని ఫలితాలను ఈ రోజు చూస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. విజన్ డాక్యుమెంట్ ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలంటూ మేము ఒక పిలుపునిస్తే ఏకంగా 17 లక్షల మంది ఆన్‌లైన్లో తమ అభిప్రాయాలు తెలియజేశారని వివరించారు. విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేశామని వివరించారు.

**తెలుగుజాతికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్** :ఇలాంటి శుభసందర్భంలో నందమూరి తారకరామారావు గారిని ఒకసారి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. తెలుగుజాతికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలుచేసి దేశ ఆర్థిక స్థితిని మార్చిన వ్యక్తి తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప వారసత్వం మన దగ్గర ఉందన్నారు. 1995లో మొదటి సారి ముఖ్యమంత్రి అయ్యానని, ప్రజల జీవితాల్లో వెలుగులు రావాలంటే, జీవన ప్రమాణాలు పెరగాలంటే సంస్కరణలు తప్పవని ఆనాడే భావించానని.. కఠిన నిర్ణయాలు తీసుకున్నామని గుర్తుచేశారు. దేశ భవిష్యత్ కూడా మార్చే శక్తి ఓ పబ్లిక్ పాలసీకి ఉంటుందని పేర్కొన్నారు. ఆనాడు ఐటీని ప్రమోట్ చేయడం వల్ల నేడు అమెరికాతో పాటు అన్ని దేశాల్లో అత్యధిక తలసరి ఆదాయాన్ని తెలుగుబిడ్డలు సంపాదిస్తున్నారని వివరించారు. ఇండియన్స్ ఇప్పటికే గ్లోబల్ లీడర్స్ అయ్యారని, గ్లోబల్ సిటిజన్స్ అయ్యే పరిస్థితికి వచ్చారని చెప్పారు. వివిధ దేశాల ప్రభుత్వాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ రాజ్యంలో కూడా మనవాళ్లే ముందున్నారని అన్నారు. 18 ఏళ్ల దొమ్మరాజు గుకేష్ అతి చిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్ కావడం తెలుగుజాతి సత్తాకు ప్రతీకన్నారు.

**జీరో పావర్టీకి అత్యంత ప్రాధాన్యం** :మన దగ్గర మెరికల్లాంటి యువత ఉన్నారని.. తిరుగులేని మానవవనరులు, సహజ వనరులు, నదులు, సముద్రతీరం ఉన్నాయని.. వీటన్నింటినీ సక్రమంగా ఉపయోగించుకుంటే ఏదైనా సాధ్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ ఉండాలనే లక్ష్యంతో పది సూత్రాలతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు స్పష్టం చేశారు. సమాజమే దేవాలయం.. పేదలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్.. ఆ స్ఫూర్తితోనే నేడు జీరో పావర్టీ కోసం సంకల్పించామని వివరించారు. పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీ 4) విధానం ద్వారా నిరుపేదలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు కృషిచేయడం జరుగుతుందని వివరించారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త రావాలనేది తన సంకల్పమని చెప్పారు. 2047 నాటికి ఇది తప్పక నెరవేరుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే దిశగా కృషిచేస్తున్నామని, ఇందుకు పాలసీలు తెస్తున్నట్లు వివరించారు. మంచి పరిశ్రమలు, ఎంఎస్ఎం ఈలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై దృష్టిసారించి, రాష్ట్రంలో నాలెడ్జ్ సొసైటీని తయారు చేసుకోవాల్సిన అవసరముందని పునరుద్ఘాటించారు. అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందేలా అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని పేర్కొన్నారు.

**నదుల అనుసంధానంతో కరువు తలెత్తదు** :తెలుగుదేశం పార్టీ చేసిన కృషివల్ల నీళ్లు సమృద్ధిగా ఉండే పరిస్థితి వచ్చిందని, ఈ ఏడాది భగవంతుడు కరుణించాడని ముఖ్యమంత్రి అన్నారు. ఈ రోజు అన్ని రిజర్వాయర్లలో దాదాపు 750 టీఎంసీల నీళ్లు ఉన్నాయంటే అది తెలుగుదేశం పార్టీ ఆలోచనా విధాన ఫలితమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పట్టిసీమ తరహాలో నదుల అనుసంధానం వల్ల కరువు అనే మాటరాదన్నారు. గోదావరి నుంచి పెన్నా వరకు నీళ్లు తీసుకెళ్లే అంశంపై ఎన్‌డీఏ ప్రభుత్వం ఆలోచన చేస్తోందని.. బనకచర్ల వరకు తీసుకెళ్లగలిగితే రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందే పరిస్థితి వస్తుందన్నారు. మరోవైపు గోదావరి, వంశధార అనుసంధానంపైనా ఆలోచిస్తున్నామని, ఇదే జరిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదని, దక్షిణ భారతంలోనే మనం నెంబర్‌వన్ రాష్ట్రంగా మారే పరిస్థితి వస్తుందని వివరించారు. అందుకే నీటి భద్రతకు విజన్ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. కరెంటు ఛార్జీల్లో ఆప్టిమైజేషన్ తీసుకురావాలని చూస్తున్నామని, గతేడాది 5 రూపాయల 19 పైసలుగా ఉన్న ప్రొక్యూర్‌మెంట్ సగటు వ్యయాన్ని ఈ ఏడాదికి నాలుగు రూపాయల 80 పైసలకు తగ్గించామని, ఇంకా తగ్గించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

**అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యం:** వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగం, టెక్.. ఇలా దేనికి సంబంధించిన ఉత్పత్తి అయినా ప్రపంచ మార్కెట్లో పోటీపడేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తామని ముఖ్యమంత్రి అన్నారు. స్వచ్ఛాంధ్ర మన జీవితంలో భాగం కావాలని, స్వచ్ఛమైన రాష్ట్రంతో పాటు స్వచ్ఛమైన ఆలోచనలూ ముఖ్యమని పేర్కొన్నారు. ఆలోచనలు కలుషితమైతే వాతావర ణం కూడా కలుషితమవుతుందని పేర్కొన్నారు. డేటా భవిష్య త్‌లో గొప్ప సంపద అని పేర్కొన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని పనిచేయగలిగితే మన ఉత్పాదకత పెరుగుతుందని, సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. వీటన్నింటినీ సాకారం చేసేందుకు విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు తీసుకొచ్చామని వివరించారు.

**స్వర్ణాంధ్ర-2047లో భాగస్వాములు అవ్వండి** :2047 నాటికి 2.4 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల రాష్ట్ర జాతీయ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల తలసరి ఆదాయం 42 వేల అమెరికన్ డాలర్లకు చేరుకుంటుదన్నారు. ఈ విజన్ ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలని.. ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని.. రాష్ట్రాన్ని దేశంలో నెంబర్‌వన్‌గా నిలపడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఇప్పటివరకు అందరం సిలికాన్ వ్యాలీ గురించి మాట్లాడామని, రేపటి నుంచి ఆంధ్రా వ్యాలీ ఓ సక్సెస్ స్టోరీ అవుతుందని చెప్పారు. ఇచ్ఛాపురం నుంచి మంత్రాలయం వరకు ప్రతి ప్రాంతాన్నీ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సుస్థిర ప్రభుత్వం ఉండాలని చెప్పారు. తనను నమ్మిన తెలుగు జాతిని పైకి తీసుకురావాలన్న ఏకైక లక్ష్యంతోనే తాను పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

## నీటి సంఘం ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక

ప్రజాభూమి పలాస:
వజ్ర కొత్తూరు కు చెందిన ఆరు టీఎంసీలు సంబంధించి మర్రిపాడు నీటి సంఘం ఆధ్వర్యంలో పాత టెక్కలిలో రేపు జరగబోయే నీటి సంఘం ఎన్నికల్లో అభ్యర్థులు ఎంపిక కోసం చర్చించిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కర్ని రమణ ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ సిరియా శివప్రసాద్ సిరియా రమణమూర్తి మాజీ ఎంపీటీసీ బాలక గిరి 'సుంకర జగన్నాధ పురం సర్పంచ్ అఖిల్. దొర్రునారాయణ స్వామి పొల్లాడ మాజీ సర్పంచ్ అట్టాడ రఘు .అప్పారావు సమక్షంలో నీటి సంఘాల అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది.





# కాట్రావులపల్లి లో ఉమర్ అలీషా ప్రవచనాలు




ప్రజా భూమి జగ్గంపేట

భక్తి, విశ్వాసం,లక్ష్యంతో ఆరాధన లో పాల్గొన్న వారి కష్టాలు, దుఃఖములు అధిగమించి, మనశ్శాంతి, ఆరోగ్యం, తృప్తి లభించునని పీఠాధిపతి ఉమర్ అలీషా స్వామి అనుగ్రహ భాషణ చేశారు. 13-12-24 శుక్రవారం ఉదయం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాదుకా పూజా మహోత్సవం స్థానిక కన్వీనర్ శ్రీ ఆకెటి సూరి పంతులు మాస్టారు ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. పీఠాధిపతి ఉమర్ అలీషా స్వామి వారికి పూలతో ఘన స్వాగతం పలికారు. పీఠాధిపతి ఉమర్ అలీషాస్వామి వారికి వేద పండితుల గోపాల శర్మ అధ్వర్యంలో పాదుకలు తొడిగి వేద మంత్రాలతో గులాబీ పూలతో పాద పూజ వైభవంగా నిర్వహించారు. సూరి పంతులు మాష్టారు మాట్లాడుతూ సద్గురు ప్రభోదిత జ్ఞానము ద్వారా మానవుడు జ్ఞాన స్వరూపి గా పరిణామంచెందుతాడని, మానవ జన్మకు సార్ధకృత లభిస్తుంది అన్నారు. వేద పండితులు శ్రీ గోపాల శర్మ గారు మాట్లాడుతూ పాదుకా పూజ విశిష్టతను సభకు వివరించారు. వందలాది సభ్యులు పాద పూజ లో పాల్గొని మహాదానందం చెందారు. పీఠాధిపతి ఉమర్ అలీషా స్వామి మాట్లాడుతూ ఉమర్ అలీషా ఆశ్రమ నిర్మాణం లో సూరి పంతులు మాస్టారి కృషి అనిర్వచనీయం. ఎందరో పిల్లలకు చదువు నేర్పి, వారిలో ఆధ్యాత్మిక పునాదులు వేసి, వారు ఉన్నత స్థానానికి వచ్చేలా కృషి చేశారని వారికి నా ఆశీస్సులు అని అన్నారు. అనారోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా నేటి పాద పూజ లో పాల్గొన్న శ్రీ సూరి పంతులు మాస్టారి ని, వేద పండితులు గోపాల శర్మని స్వామి శాలువలు కప్పి సన్మానించారు. స్వామి వారు మాట్లాడుతూ భక్తి, విశ్వాసం, లక్ష్యం తో నిర్వహించే కార్యక్రమం మానసిక ప్రశాంతత ను ప్రసాదించు నని ఉమర్ అలీషాస్వామి వారు అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటి, భూగ్రహము ను రక్షించు కోవాలని కోరారు. భవిష్యత్తులో భయంకరమైన అనారోగ్యాలకు గురి కాకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా 3 మొక్కలు నాటి, సామాజిక భాధ్యత నిర్వర్తించమనీ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పిట్టా సుగుణ రావు, మాజీ సర్పంచ్ శ్రీ సుంకర సీతారామయ్య మరియు అనేక మంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు. హారతి తో సభ ముగిసింది. పీఠం కన్వీనర్ ఉమర్ అలీషా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కాకినాడలో అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి ర్యాలీ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాకినాడలోని జిల్లా పరిషత్ సెంటర్ నుండి ర్యాలీగా కలెక్టరేట్ చేరుకుని అన్నదాతకు అండగా వై.యస్.ఆర్.సి.పి కార్యక్రమంలో పాల్గొని జిల్లా జాయింట్ కలెక్టర్ కి కూటమి సర్కార్ రైతులకు చేసిన దగాపైన విజ్ఞాపన పత్రం అందజేసి అనంతరం మీడియాతో మాట్లాతూ రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చక లేకపోయినా కూటమి ప్రభుత్వం రాజీనామా చేయాలన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని పక్కనపెట్టి ఏదో నామకహ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కురసాలతో పాటు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాటర్ వర్క్స్ యూనియన్ డిమాండ్స్ పరిష్కరించాలి

## ( 5 వ రోజుకు చేరిన ఎపి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సమ్మె కు ) పౌర సంక్షేమసంఘం మద్దతు




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

అవుట్ సోర్సింగ్ ద్వారా మున్సిపాలిటీ సంస్థల్లో 25 ఏళ్లుగా పనిచేస్తున్న 14వేల మంది కార్మికు లు 8 డిమాండ్లతో ఎపి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన సమ్మె 5వ రోజుకు చేరుకుంది. కాకినాడ విక్టోరియావాటర్ వర్క్స్ బయట రామారావు పేట రోడ్ లో 225 మంది కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. వీరి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే దిశగా రాష్ట్ర నాయకులతో ప్రభుత్వం చర్చలు నిర్వహించి సమ్మె విరమింపజేయాలని వారికి మద్దతుగా పౌర సంక్షేమ సంఘం సంఘీ భావం ప్రకటించింది. దీక్షల శిబిరాన్ని సందర్శించిన పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు నగర ప్రజల తరఫున మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రమణరాజు సమ్మె కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ 25 ఏళ్లుగా వాటర్ వర్క్స్ ఇన్ డోర్ లో 32 మంది అవుట్ డోర్ లో 21 మంది వీధి దీపాల నిర్వహణలో 18మంది సెల్యూరిటీలో 50మంది పార్కు మజ్దూర్ గా 52మంది వర్క్ ఇన్స్పెక్ట ర్స్ గా 15మంది వికాస్ నుండి కాంట్రాక్ట్ వర్కర్స్ గా 14మంది కంప్యూ టర్ ల్యాబ్ ఎనలిస్ట్స్ గా టర్న్ క్లర్క్స్ గా ఫిల్టర్ బెడ్ ఆపరేటర్లు గా ఎసిబి డ్రైవర్లుగా హైడ్రాలిక్ ఆపరేటర్లు గా హెల్పర్లు గా మరింత మంది కాకినాడ మున్సి పల్ కార్పొరేషన్ ఇంజ నీరింగ్ విభాగంలో పనిచేస్తూ అన్ స్కిల్డ్ లేబర్ గా రూ.15వేలు స్కిల్డ్ లేబర్ గా రూ.18, 500 నెలజీతం మాత్ర మే పొందుతున్నారన్నా రు. ఇదేరకమైన కార్మికు లకు హెల్త్ విభాగంలో 21 వేయి నుండి 24,500 వేతనం ఇస్తుండగా కేవలం ఇంజనీరింగ్ విభాగంలో వివక్షత చూపడం క్షంతవ్యకరం కాదన్నారు. 1980వ దశకంలో అప్పటి మున్సిపల్ చైర్మన్ జ్యోతుల సీతా రామమూర్తి హయాంలో రోజుకు 18మిలియన్ లీటర్ల త్రాగునీరు సరఫరా చేసిన వాటర్ వర్క్స్ సంస్థ ప్రస్తుతం రోజుకు 84మిలియన్ల త్రాగునీరు సరఫరా చేస్తున్నప్పటికీ ఇంజనీరింగ్ సిబ్బంది పోస్టులు పెంపు చేయ కుండా 12 మందితోనే కొనసాగించడం శోచనీయంగా వుందన్నారు. జిల్లాలోని అనేక మున్సిపాలిటీల లో వ్యత్యాసం లేకుండా జీతాలు ఇస్తున్నప్పటికీ కాకినాడ కార్పోరేషన్ లో మాత్రం శాంక్షన్ పోస్టులు పెంచనందున వర్కర్లు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18లోగా చర్చలు పూర్తి చేసే అవకాశం వున్నందున డిమాండ్లు నెరవేర్చే దిశగా కార్మికులను పై అధికారులు ఇబ్బంది పెట్టకుండా సమ్మెను శాంతియుతంగా పరిష్కార చర్యలతో విర మింప జేయాలన్నారు. సమ్మె బాట పట్టిన కాకినాడ కార్పోరేషన్ ఇంజనీరింగ్ వర్కర్లు 225 మందిలో ప్రతి రోజూ 3షిఫ్ట్ వేళల్లోనూ 50మందికి పైగా 24 గంటలు జీతం ఆశించ కుండా సమ్మె చేస్తూనే త్రాగునీరు సరఫరాలో ఆటంకాలు రాకుండా ఉచిత సర్వీస్ అందిం చడం పట్ల ప్రజలు ప్రజా సంఘాలు అన్ని రాజ కీయపక్షాలు హర్షంతో సంపూర్ణ మద్దతు ప్రకటి స్తున్నాయన్నారు. సమ్మె పరిష్కారం సకాలంలో చేయకుంటే అఖిలపక్షం ఏర్పాటుతో ప్రభుత్వం దృష్టికి ప్రజల సమక్షాని కి మరింత ముందుకు తీసుకువెళ్లే శాంతియుత ఆందోళన కు పౌరసంఘం అండ గా నిలుస్తుందన్నారు. యూనియన్ రాష్ట్ర డిమాండ్స్ గా టెక్నికల్ నాన్ టెక్నికల్ జీతాలను 29,200 రూపాయలు 24,500 రూపాయలు చేయాలని 15ఏళ్ల సర్వీస్ పూర్తయిన వారిని క్రమబద్ధీకరించాలని ఆదివారాలు పండుగ సెలవులివ్వాలని చనిపోయిన కార్మికునికి 10 లక్షలు అంగవైకల్యం పొందిన వారికి 5లక్షలు కుటుం బంలో ఉద్యోగ అవకా శం కల్పించాలని హెచ్ ఆర్ అమలు సీనియారి టీ ప్రాతిపదిక జీతాలు స్వల్పజీతాలిస్తున్నందున ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని కోరుతున్నారు. యూనియన్ కాకినాడ అధ్యక్షులు బత్తుల శివశంకర్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి శ్రీధర్ కె ఐ పి శంభు ప్రసాద్ యక్కల శ్రీనివాసరావు కుడిపూడి వీరభద్రరావు సత్యనారాయణ జాడ అప్పలరాజు పి నగేష్ వై శ్రీనివాస్ పి రాజేంద్ర ప్రసాద్ సతీష్ భద్రం ప్రసాద్ సూరిబాబు శేషాచలం రాంబాబు వీరబాబు శ్రీధర్ శిబిరానికి నాయకత్వం వహించారు.

# సాక్షి రిపోర్టర్లపై కూటమి నేతల దాడి అమానుషం

## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

ప్రజాభూమి,కాకినాడరూరల్

కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం, వేముల మండల కేంద్రం లో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కు వెళ్లిన సాక్షి టివి రిపోర్టర్ శ్రీనివాస్, కెమెరామెన్ రాము, సాక్షి పత్రిక విలేఖరి రాజారెడ్డి ల పై ఎన్ డి ఏ (తెదేపా) కూటమి నేతల దాడి అమానుషం అని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు ఖండించారు. సాక్షి బృందంపై దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని, ఇది ఎంతమాత్రం సబబు కాదని, మీడియాపై దాడి చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించకుండా తగిన కఠిన చర్యలు తీసుకోవాలని, అప్పుడే మీడియాపై దాడులు ఆగుతాయని వారు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి సూచించారు.

**జర్నలిస్టులపై దాడి హేయం:ఎపియుడబ్ల్యుజె ఖండన**

విరీడియా సంస్థల యాజమాన్యాలపై ఉన్న రాజకీయ కక్షల్ని ఆ సంస్థల్లో పని చేసే జర్నలి స్టులపై ప్రదర్శించడాన్ని ఎపియుడబ్ల్యుజె ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిరచింది. కడప జిల్లా వేముల వద్ద సాగునీటి సంఘాల ఎన్నికల్ని కవర్ చేసేందుకెళ్ళిన ఓ విరీడియా సంస్థ ప్రతినిధులపై టిడిపి నాయకులు చేసిన దాడిని ఎపియుడ బ్ల్యుజె తీవ్రంగా తప్పుబట్టింది. జర్నలిస్టులకు.. రాజకీయ పార్టీలకు సంబంధం ఉండదు. జర్నలిస్టులు ఏ సంస్థలో పనిచేసినా వార్తల సేకరణకు మాత్రమే ప్రాధాన్యతనిస్తారు. అంతవరకే పరిమితమౌతారు. ఆయా యాజ మాన్యాల వ్యక్తిగత, రాజకీయ లక్ష్యాల్తో జర్నలిస్టులు ప్రయాణించరు. వైకాపా, టిడిపిల మధ్య ప్రత్యక్ష వైరం ఉండొచ్చు. అంతమాత్రాన సాక్షి విరీడియా ప్రతినిధ పలపై టిడిపి నాయకులు దాడి చేయడం సరికాదని జిల్లా కమిటీ నాయకులు తప్పుబట్టారు. ఇలాంటి దాడుల్ని ఏ పార్టీ కూడా ప్రోత్సహించకూడదని పేర్కొన్నారు. నిందితులెంతటివారైనా కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల రక్షణ చట్టం ఆవశ్యకతను కమిటీ నాయకులు స్వాతిప్రసాద్ ఈ సందర్భంగా మరోసారి ప్రస్తావించారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న నేపధ్యంలో ప్రభుత్వాలు వెంటనే ఈ చట్టాన్ని తేవాల్సిన ఆవశ్యకతుందన్నారు. లేనిపక్షంలో తమ తప్పుల్ని ఎత్తిచూపే జర్నలిస్టుల్ని కొన్నివర్గాలు అంతం చేసేందుక్కూడా వెనుకాడని పరిస్థితి రాష్ట్రంలోని పలుచోట్ల ఉందన్నారు. ప్రజలు సమాచారాన్ని తెలుసుకునే హక్కును ప్రభుత్వం పరిరక్షించాలి. జర్నలిస్టు వ్యవస్థపై ఇలాగే దాడులు జరిగితే రాన్రాను ఈ హక్కు హరించుకుపోయే ప్రమాదముంది. జర్నలిస్టులపై జరిగే దాడుల్ని అన్నివర్గాలు ఖండిరచాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కమిటీ నాయకులు స్వాతిప్రసాద్, ఎన్కె దుర్రాని, అంజిబాబు, సుంకర ప్రసాద్, వెలిది వెంకటరత్నం, అడపా వెంకట్రావు, చిక్కం పళ్ళంరాజు, మండేల శ్రీరామమూర్తి, గంట్రోతు గోపాలస్వామి తదితరులు పేర్కొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారు!

## రైతులకు తక్షణం ఇన్పుట్ సబ్సిడీ చెల్లించాలి.

## పిల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అమలాపురం ర్యాలీ .

ప్రజాభూమి రామచంద్రపురం.



కూటమి ప్రభుత్వం కల్లబొల్లి కబుర్లతో గద్దెనెక్కి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఎమ్మెల్సీ రామచంద్రపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ పేర్కొన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం వైసీపీ శ్రేణులు ఛలో అమలాపురం తరలి వెళ్లారు. రామచంద్రపురం పట్టణంలో గల వైసీపీ కార్యాలయం నుంచి సూర్యప్రకాష్ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. రామచంద్రపురం నుండి అమలాపురం కార్లు, బైకులు తో బయలుదేరి వెళ్లారు. ర్యాలీని సూర్య ప్రకాష్ ఊపి ప్రారంభించారు. నియోజకవర్గంలో కాజులూరు,కె.గంగవరం రామచంద్రపురం రూరల్,మండలాలనుంచి కూడా ఇన్చార్జి సూర్యప్రకాష్ పిలుపుతో భారీగా వైయస్సార్సీపి శ్రేణులు అమలాపురం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రైతులకు జరుగుతున్న అన్యాయానికి, రైతులను మోసం చేసిన విధానం పట్ల కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడానికి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ప్రజలకు అనేక హామీలు ఇచ్చారన్నారు. ఆ హామీలు నెరవేర్చకుండా కూటమి నాయకులు మోసగించారని ఈసంధర్బంగా ఆయన విమర్శించారు. రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో అమలాపురం పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి అమలాపురం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇన్ సబ్సిడీ రూపంలో రూ 20 వేల రూపాయలు అందిస్తానని చెప్పి మోసగించిందని అన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రతి పంటకు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేశారని గుర్తు చేసారు. ఇన్సూరెన్స్ ప్రీమియంను అప్పట్లో తమ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు .ప్రస్తుతం పంట పనులకు కూలీలు దొరకని పరిస్థితులు నెలకొన్నాయని అందుచేత యాంత్రీకరణ విధానం అమలు చేసి తద్వారా రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వాలని ఈసంధర్బంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు దాటిన నేటికీ జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పులను ఎంచడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలిస్తోందన్న విషయాన్ని మర్చిపోకూడదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పిదాలపై మాట్లాడుతున్నారని, ఆయన చేసిన తప్పులు వల్లే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని అనుకుంటున్నందున చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని పేర్కొన్నారు. హామీల విషయంలో మోసం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలందరి తరపున ప్రతిపక్ష పార్టీగా వైఎస్సార్సీపి అండగా నిలబడుతుందన్నారు. ప్రజల తరపున పోరాటం చేసి అధికార పక్షం చేస్తున్న తప్పులను ఎండగడతామని అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గాదంశెట్టి శ్రీధర్, పెంటపాటి శ్రీనివాస్, పిల్లి కృష్ణమూర్తి, వనుం వెంకట సుబ్బారావు, మట్ట ఆదినారాయణ, చిన్నారి, మాతా మురళి, పోల్నాటి ప్రసాదు, జడ్పీటీసీలు , ఎంపీపీలు, పలువురు వైసిపి నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిన వైయస్ఆర్ కాంగ్రెస్

- సాగునీటి సంఘాల ఎన్నికలపై కేంద్రపార్టీ కార్యాలయం నుంచి సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్
- పాల్గొన్న రీజనల్ కోఆర్డినేటర్స్, జిల్లా పార్టీ అధ్యక్షులు
- పార్టీ నేతల అభిప్రాయాలను అధినేత వైయస్ జగన్ కు నివేదించిన సజ్జల
- అందరి అభిప్రాయాల మేరకు ఎన్నికలను బహిష్కరించాలని అధినేత నిర్ణయం: - సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడి

ప్రజాభూమి,తాడేపల్లి:

**సాగునీటి సంఘాల ఎన్నికలపై టెలి కాన్ఫరెన్స్:**

రాష్ట్రంలో సాగునీటి సంఘాలకు జరుగుతున్న ఎన్నికలను అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, ఈ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు, పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ అన్ని జిల్లాల అధ్యక్షులతో పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ తీరు దారుణం:

సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఆయా జిల్లాల్లో ప్రభుత్వ సూచనలతో అధికార యంత్రాంగం వ్యవహరించిన తీరును టెలి కాన్ఫరెన్స్లో సమీక్షించారు. ఈ సందర్భంగా



పార్టీ జిల్లాల నేతల నుంచి వచ్చిన స్పందన, వారి అభిప్రాయాలను పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్, ఈ సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అత్యంత దారుణ వైఖరికి నిరసనగా, ఎన్నికలు బహిష్కరించాలని నిర్ణయించారు.

కాన్ఫరెన్స్లో నేతలు ఏం చెప్పారంటే..:

–సాగునీటి సంఘాల ఎన్నికల్లో వైయస్సార్సీపీ పోటీ చేస్తున్న చోట్ల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాన్ని ప్రయోగించి, కూటమి ప్రభుత్వం దారుణంగా అధికార దుర్వినియోగంకు పాల్పడుతోంది.

– ఎన్నికల నిబంధనల ప్రకారం సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అలాగే అడిగిన చోట్ల సీక్రెట్ బ్యాలెట్ ప్రకారం ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. ఆ బాధ్యత ప్రభుత్వ యంత్రాగానిది.

– కానీ దానికి పూర్తి భిన్నంగా కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారుల ఏకపక్షంగా నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారు.

–ఈ ఎన్నికల్లో పాల్గొనాలని నిర్ణయించిన వైయస్సార్సీపీ నేతలు, కార్యకర్తలపై దౌర్జన్యాలకు దిగుతున్నారు.

– పోలీసులను ప్రయోగించి తప్పుడు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు.

– జిల్లాల్లో రెవెన్యూ అధికారులు ఎన్ఓసీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. దాన్ని ప్రశ్నించిన పార్టీ నాయకులను, ప్రజా ప్రతినిధులను హౌస్ అరెస్టులు చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు.

– కూటమి పార్టీలకు చెందిన వారు, తమకు గెలిచే అవకాశం లేకపోయినా, దౌర్జన్యంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎలాగైనా సరే గెలవాలనే ఉద్దేశంతో రౌడీయిజానికి కూడా దిగుతున్నారు.

– వాటిని వెలుగులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించిన మీడియాపైనా దాడులకు దిగడం ద్వారా కూటమి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలకు తెగబడుతోంది.

– అందుకే ఎన్నికల్లో పోటీ చేయొద్దని, కూటమి ప్రభుత్వ దాష్టికానికి నిరసగా ఈ ఎన్నికలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉండాలని నేతలు అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నేతల నుంచి వచ్చిన స్పందనను పార్టీ అధినేత వైయస్ జగన్కు నివేదించిన నేపథ్యంలో సాగునీటి ఎన్నికలను బహిష్కరించడం ద్వారా కూటమి ప్రభుత్వ అప్రజాస్వామిక, నిరంకుశ విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని పార్టీ అధినేత వైయస్ జగన్ నిర్ణయించినట్లు వెల్లడించిన సజ్జల రామకృష్ణారెడ్డి.

# ఆహుతులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**-రాష్ట్రంలోని విభిన్న సంస్కృతులను ప్రతిబంబించేలా ప్రదర్శనలు**

**-కళాకారుల ప్రదర్శనలతో పులకించిన విజయవాడ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడ నడిబొడ్డున ఉన్న ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 విజన్ శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి వేల సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భాంగా సభా కార్యక్రమానికి ముందుగా వీక్షకులను ఉత్సాహపరచడానికి రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకుల మనస్సులను దోచాయి. గణేష్ వందనం కూచిపూడి నృత్యంతో ప్రారంభమైన సాంస్కృతిక ప్రదర్శనలు దాదాపు 2గంటలకు పైగా సాగాయి. రమణ, రాజేష్ ల బృందం రూపొందించి ఆలపించన విజన్ 2047పై పాటలు ఆకట్టుకున్నాయి. అలాగే వ్యవసాయం థీమ్ తో పది మంది కూచిపూడి నృత్య కళాకారులు చేసిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను అలరించింది. ఇక పేదరికంపై 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను అలరించింది. ఇక మిమిక్రీ బాబూరావు చేసిన మిమిక్రీకి ఆహుతుల చప్పట్లతో ప్రాంగణం మార్మోగిపోయింది. ఏసు ప్రసాద్ బృందం చేసిన గరగలు జానపద కళా రూపం ఆకట్టుకుంది. రాజీవ్ బృందం డప్పులతో చేసిన కళా ప్రదర్శన విశేష మన్ననలు పొందింది. అటుపై స్వచ్ఛాంధ్ర థీమ్ తో 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అలరించింది. హరిబాబు బృందం ప్రదర్శించిన హాస్యవల్లరి కార్యక్రమం నవ్వులు పూయించింది. శ్రీదేవీ బృందం ప్రదర్శించిన బుర్రకథ ఆకట్టుకుంది. అలాగే సత్యరాజు బృందం ప్రదర్శించిన హంసధ్వని కూచిపూడి నృత్యాలయ, ఎనికేపాడుకు చెందిన విజ్ఞాన విహార హై స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక నృత్యాలు వీక్షకులను తన్మయత్మానికి గురిచేశాయి. దాదాపు రెండు గంటలు సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఆకట్టుకున్నాయి. కళాకారులు, చిన్నారులు ప్రదర్శనలు కార్యక్రమానికి హైలేట్ గా నిలిచాయి.

## చిన్న వెంకన్న సందర్శించినజాతీయ జర్నలిస్టు సంఘ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి, ద్వారకాతిరుమల

విజయవాడలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్ యూ జె )నేతలు ద్వారకాతిరుమల ను సందర్శించి దైవ దర్శనం చేసుకున్నారు. ఆలయ చైర్మన్ శ్రీ ఎస్ వి సుధాకర్ సూచనల మేరకు ఆలయ అధికారులు ఎన్ యూ జే నేతలకు స్వాగతం పలికి దైవ దర్శనం చేయించి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. ఆలయ అర్చక స్వాములు ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరుని చరిత్ర, వైభవాన్ని 20 రాష్ట్రాల నుంచి వచ్చిన పాత్రికేయ సంఘాల నేతలకు వివరించారు. ఆలయ ప్రసాదాలను అందజేశారు. ఎన్ యు జే జాతీయ అధ్యక్షుడు రాస్ బిహారి, ఉపాధ్యక్షులు శివకుమార్, రాణా, జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం డి వి ఎస్ ఆర్ పున్నంరాజు, ప్రధాన కార్యదర్శి ఎం యుగంధర్ రెడ్డి, జాప్ ట్రస్ట్ చైర్మన్ పి సుభాష్ బాబు, సీనియర్ నేత డి వెంకా రెడ్డి ఈ బృందంలో ఉన్నారు.

## సీఎం పర్యటనకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

### పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి, పోలవరం

పోలవరం ప్రాజెక్టు సందర్శనకు అనగా 16వ తేదీన సీఎం చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా చేయాలని అధికారులను ఆదేశించారు. నేడు ఆయా ప్రాంతాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం సీఎం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. డ్యామ్ శిల్పి కాపర్ డాం , బ్యారేజీ లీకులు పగుళ్లు అన్ని పరిశీలించి, అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, బారికేడింగ్, తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని, హెలీప్యాడ్ ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కారటం సాయి , కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ ,జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ ,మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని ,బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు , వైస్ ప్రెసిడెంట్ తెలగంశెట్టి రాము , జనసేన నాయకులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇరువురు పై కేసు నమోదు



ప్రజా భూమి ప్రతినిధి, చింతలపూడి

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇరువురి ముద్దాయిలను కోర్టుకు హాజరు పరిచినట్లు ఎక్సైజ్ పి అశోక్ చెప్పారు. ప్రోహిబిషన్ & ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ,ఏలూరు, శ్రీలత డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ (డిపిఈవో ) ఏలూరు ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిది లో చింతలపూడి మండలం, రేచర్ల గ్రామంలో పాత బెల్లపు ఊట తయారీ మరియు నాటు సారాయి నిర్వాహకులు కేసులో ముద్దాయిలుగా ఉన్న కొనుసూతు అంజలి మరియు ఇస్లావతు వాసు లను 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ చింతలపూడి వారి ఎదుట హాజరు పరచి ఇరువురి పై బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది అని ఎక్సైజ్ సి.ఐ పి.అశోక్ చెప్పారు.

## అటవి భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని తాసిల్దార్ కు వినతి పత్రం



ప్రజాభూమి,వి.ఆర్.పురం

మండలంలోని ములకనపల్లి పంచాయతీలో గల వీర పాపన్న కుంట, గొల్లగూడెం, ముల్కనపల్లి, గ్రామాల రైతులు తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్నా భూమి హక్కుదారులకు, అటవి భూముల హక్కు పత్రాలు ఇవ్వాలని, శుక్రవారం ములకనపల్లి పంచాయతీలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో రైతు సంఘ ఆధ్వర్యంలో తాసిల్దార్ సరస్వతి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘ కార్యదర్శి వడ్లది రమేష్, మాజీ రైతు సంఘ కార్యదర్శి నాగిరెడ్డి మాట్లాడుతూ పూర్వకాలం నుండి భూమి సాగు చేసుకున్న వంటి రైతులకు ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన స్పందించట్లేదని 56 మంది రైతులు సాగులో ఉండగా, 15 మందికి అటవి భూమి హక్కుపత్రాలు ఇచ్చారు, 41 మందికి ఇవ్వాల్సి ఉంది తక్షణమే వారికి అటవి భూమి అక్కు పత్రాలు ఇవ్వాలని, భూమి సాగు చేసుకుంటున్నా వంటి యజమాని మృతి చెందినప్పుడు వారి వారసులకు అటవి భూమి పత్రాలు వారికి ఇవ్వాలని, లేని పక్షంలో రైతులను కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తాసిల్దార్ సరస్వతి మాట్లాడుతూ మీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సాగు చేసుకుంటున్నా భూములను పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలాగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కారం సునీత, రాంబాబు, తిరుమల, సుక్కమ్మ, రాజయ్య, గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండల కేంద్రమైన ఏలేశ్వరంలో ఆదివారం నిర్వహించే ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏలేశ్వరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. సాయి శంకర్ నేత్రాలయ సౌజన్యంతో కాకినాడకు చెందిన కిరణ్ కంటి ఆసుపత్రి ప్రఖ్యాత వైద్యులు ఈ శిబిరంలో వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ శిబిరంలో విద్యార్థుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులు కళ్ళజోళ్ళు ఉచితంగా అందించడంతోపాటు ఆపరేషన్లు కూడా చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ఏలేశ్వరం పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న శాసనసభ్యులు బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి, పోలవరం

పోలవరం మండలం గూటాల గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు , జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ద ర్శించుకున్నారు. అనంతరం పట్టిసీమ గ్రామంలోని రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గారు, ఆర్డిఓ ఎన్వి రమణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ పాల్గొన్నారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించెందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శిస్తుంది ఆయన అన్నారు. భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు సమస్య, భూవిస్తీర్ణంలో తేడాలు, ఫ్రీ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు, అసైన్డ్ వంటి వాటిపై వినుతలు తీసుకుని పరిష్కారం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పోలవరం మండల అధ్యక్షులు గునపర్తి సత్యనారాయణ(చిన్ని ) ,మొగల్ల హరిబాబు ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకలక్ష్మి ,జనసేన నాయకులు కొణతాల ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ తెలగంశెట్టి రాంప్రసాద్ , కురసం రమేష్, ఆటపాకాల వెంకటేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయి కృష్ణ మూర్తి, కాకి అయ్యప్ప, మామిడిపల్లి వరప్రసాద్, ఒనిమిరెడ్డి సీతయ్య , పోలవరం గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ మెంబెర్ వీరపుశెట్టి సత్యనారాయణ, మండల్ కార్యదర్శి మామిడిపల్లి స్వాతి,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కరిబండి గని రాజు, వైస్ ప్రెసిడెంట్ పందిటి రాంకీ, కార్యదర్శి మాదేపల్లి, అచ్చన్న సాన లక్ష్మి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నునకాని రాంబాబు గ్రామ సర్పంచ్ సబ్బారాపు శ్రీరామ మూర్తి ,బీజేపీ నాయకులు కరిబండి నాగరాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీలో 8,99,895 సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్

**- కేంద్ర చట్టం, న్యాయ మంత్రిత్వ , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ వెల్లడి.**

**- లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.**



ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌తో సహా, ముఖ్యంగా ఏలూరు జిల్లాలో దేశవ్యాప్తంగా ఎన్ని సివిల్, క్రిమినల్ కేసుల పెండింగ్‌లో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల విభజన తర్వాత ఏర్పడిన జిల్లాల్లో కొత్త జిల్లా కోర్టులను ఏర్పాటు చేయడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా అని, న్యాయస్థానాలలో ఖాళీల సంఖ్య, వాటి భర్తీకి కేంద్రం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో శుక్రవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర చట్టం, న్యాయ మంత్రిత్వ , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో 8,99,895 సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అందించిన సమాచారం ప్రకారం అక్టోబర్ 31 వరకు ఏలూరు జిల్లాలో 65,848 సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి బదులిచ్చారు.న్యాయ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్ మొదలైన తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందుపరచాలని భావిస్తున్నామని మంత్రి లిఖితపరంగా తెలిపారు.

2015 ఏప్రిల్‌లో జరిగిన ప్రధాన న్యాయమూర్తుల సమావేశంలో ఆమోదించిన తీర్మానం ప్రకారం ఐదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న కేసులను క్లియర్ చేయడానికి మొత్తం 25 హైకోర్టులు, జిల్లా కోర్టుల పరిధిలో కమిటీలను ఏర్పాటు చేశారని, పద్నాలుగో ఫైనాన్స్ కమిషన్ ఆధ్వర్యంలో క్రూరమైన నేరాల కేసులను పరిష్కరించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్లు, మహిళలు, పిల్లలు మొదలైన కేసులను 862 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు విచారణ కోసం పనిచేస్తున్నాయని, ఎంపీలు, ఎమ్మెల్యేలకు సంబంధించిన క్రిమినల్ కేసులను వేగంగా ఛేదించడానికి పది ప్రత్యేక న్యాయస్థానాలు, తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పనిచేస్తున్నాయని, అత్యాచారం, పోక్సో చట్టం పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించడం కోసం దేశవ్యాప్తంగా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి సమాధానం ఇచ్చారు.

30.09.2024 నాటికి 408 ప్రత్యేక కోర్టులతో సహా 750 ఎఫ్ టి ఎస్ లు దేశవ్యాప్తంగా 2,81,000 కంటే ఎక్కువ కేసులను పరిష్కరించినట్లు, కోర్టులలో పెండింగ్ కేసులు తగ్గించడానికి ప్రభుత్వం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ సవరణ చట్టం, 2018, వాణిజ్య న్యాయస్థానాల (సవరణ) చట్టం, 2018, వంటి చట్టాలను సవరించిందని, గత నాలుగు ఏళ్లలో జాతీయ లోక్ అదాలత్‌లో 21,73,26,129 కేసులు పరిష్కారం అయ్యాయని మంత్రి తెలిపారు.

## జర్నలిస్టులపై దాడులను నియంత్రించాలి....

**- దాడి చేసిన వారిపై హత్యా యత్నం కేసు నమోదు చేయాలి...**

**- దాడుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి.**



ప్రజా భూమి ప్రతినిధి,ఏలూరు

విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై టిడిపి నాయకులు దాడులకు పాల్పడి గాయపరచడం సమంజసం కాదని ఏపీయూడబ్ల్యూజే ఏలూరు జిల్లా అధ్యక్షులు కె.పి.కె.కిషోర్ తెలిపారు. పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధులపై జరిగిన దాడి పై స్థానిక జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జి రఘురామ్, ఏలూరు జిల్లా అధ్యక్షులు కె.పి.కె.కిషోర్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దేవరపు విజయ్, సెక్రటరీ శీర శ్రీనివాస్, లు మాట్లాడుతూ మీడియా కవరేజ్ కు వెళ్లిన సాక్షి టివి కరస్పాండెంట్ శ్రీనివాసులు, కెమెరామెన్ రాము, సాక్షి పత్రిక రిపోర్టర్ రాజారెడ్డి లపై ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు వచ్చిన వారు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచడం దుర్మార్గమన్నారు. అంతేకాక కెమెరాలను, సెల్ ఫోన్ల ను కూడా లాక్కొని పగులగొట్టడం హీనమైనాదన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి దాడి చేసిన వారిపై కేసు పెట్టి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు చేయడాని ఖండించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జరిగిన పత్రికా స్వేచ్ఛ భావ ప్రకటన పై జరిగిన దాడి గా పరిగణిస్తున్నమన్నారు. ఇలాంటి దాడులను పోలీస్ యంత్రంగా ప్రోత్సహించకూడదని. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరించాలని. దాడికి పాల్పడ్డ వ్యక్తులపై హత్యాయత్నం కింద కేసులు నమోదు చేసి. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలన్నారు. అనంతరం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయాళంలో ఏలూరు జిల్లా ఎస్పీ శివ కిషోర్ కి ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా ఉన్న పత్రిక వ్యవస్థపై రోజు రోజుకు దాడులు తీవ్రతరం అవుతున్నాయని ఇటీవల హైదరాబాద్ లో టీవీ9, సుమన్ టీవీ ప్రతినిధులపై దాడి జరిజరిగిందని. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు ఏలూరు జిల్లాలో పునరావృతం కాకుండా జర్నలిస్టులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత పోలీసు యంత్రాంగం తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా సెక్రటరీ బి.కె కిషోర్, ఉపాధ్యక్షులు ఉర్ల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిటీ కేబుల్ రాజు, యూనియన్ కార్యవర్గ సభ్యులు రియాజ్, పోతురాజు, రాము, రవి, రాజేష్, శ్రీనివాస్, బన్నీ దుగ్గి పోగు ప్రదీప్, సన్నీ, హరీష్ తదితరులు పాల్గున్నారు.

## అన్నదాతపై కూటమి ప్రభుత్వం కక్ష కట్టింది...

### అన్నదాతలకు అండగా వైసిపి వైసీపీ నేత ముదునూరి





ప్రజాభూమి శంఖవరం :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు గడిచినప్పటికీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, సూపర్ సిక్స్ లో భాగమైన రైతులకు ఏటా 20 వేల సహాయం అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని, రైతుల ఆక్రందనను కూటమి ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా వారిపై కక్ష కట్టిందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, ఎం.ఎం. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణమరాజు అన్నారు. కూటమి ప్రభుత్వంలో దగా పడిన రైతన్నకు అండగా నిలవాలన్న పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ముదునూరి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కార్యకర్తలు శుక్రవారం కాకినాడలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు,రైతులు కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదునూరి మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక అన్నదాతలు నష్టపోతున్నా పట్టించుకునే నాధుడే లేరన్నారు. గతంలో లాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈసారి కూడా కూటమి ప్రభుత్వం పక్కన పెట్టిందని విమర్శించారు. రైతుల వద్ద ఉన్న ధాన్యం కొని గిట్టుబాటు కల్పించాలని రైతులకు వైసీపీగా అండగా నిలుస్తుందని ముదునూరి అన్నారు. అనంతరం కలెక్టర్కు వైసీపీ శ్రేణులు వినతిపత్రం సమర్పించారు.

## "మహాదన్న సభ" ను విజయవంతం చేయండి...కూటమి నాయకులు పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో పిఠాపురం మండలం చిత్రాల గ్రామానికి చెందిన జనసేన పార్టీ రాష్ట్ర శెట్టి బలిజి కార్పొరేషన్ డైరెక్ట్ పెంకె జగదీష్ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 15 తారీఖున రాష్ట్ర సిట్టిబలిజి కార్పొరేషన్ చైర్మన్ చిట్టి బలిజి కుడిపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం జరగబోతున్న కార్యక్రమానికి ఆహ్వానం మేరకు ప్రముఖ నాయకులని పిలవడం జరిగింది. పిఠాపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మనిజనసేన పార్టీ మీడియా హెడ్ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ని పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి మ చిట్టి బలిజి గీత కార్మికుల కులాలకు 10 శాతం రాయితీ కల్పించిన గౌ?ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతాభి వందనాలు తెలియజేసేందుకు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన లాలాచెరువు సెంటర్, రాజమహేంద్రవరం నందు ఏర్పాటుచేసిన "మహాదన్న సభ" కు పిఠాపురం నియోజకవర్గం నుండి శెట్టిబలిజ, అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, ప్రభుత్వం కూటమి నాయకులు, మాజీ ఎంపీటీసీ లు గిసాల దుర్గాప్రసాద్ ,బస్వా నాగసత్తులు ,నంద్యాల జాను , దేశిరెడ్డి సతీష్ , కోన లోవరాజు , తేలు శ్రీనివాస్ , బావిశెట్టి నందీశ్వరరావు , పుణ్యమంతుల సూర్యనారాయణ మూర్తి , రాయుడు రామకృష్ణ , సూరంపూడి గణేష్ ,సూరంపూడి మాణిక్యం , దొడ్డి దుర్గాప్రసాద్ , చెల్లూరి మణికంఠ , నాయకులు తదితరులు పాల్గొన్నారు



ప్రజాభూమి
కాకినాడ

# తుని లో జర్నలిస్ట్‌ల నిరసన ప్రదర్శన
## మోహన్ బాబు పై చర్యలకు డిమాండ్




ప్రజా భూమి తుని

పెదరాయుడు పెద్దరికం మంటగలిసింది.మీడియాపై కోపాగ్నితో రగిలిపోయాడు.కుటుంబ కలహాలతో కోపోద్రికుడయిన సినీనటుడు మోహన్ బాబు రంకెలేసాడు. మీడియాపై చెయ్యి వేసి చేయరాని తప్పు చేసాడు.టీవీ నైన్ కెమెరామెన్ పై దాష్టీకానికి పాల్పడ్డాడు.మోహన్ బాబు దుర్చర్యను నిరశిస్తూ తుని జర్నలిస్ట్ లు నిరసన ప్రదర్శన చేసారు.రెవిన్యు కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన జర్నలిస్ట్ లు తహాశీల్దార్ ప్రసాదరావు కు వినతిపత్రం అందజేశారు.అక్కడ్నుంచీ టౌన్ సీఐ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ కొనసాగింది.సీఐ గీతారామకృష్ణ కు వినతి పత్రం అందజేశారు.టీవీ నైన్ రిపోర్టర్ నానాజీ ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పసగడుగుల రాంబాబు, ప్రభాకర్,రియాజ్ దేవవరపు అర్జున్,టీవీ ఫైవ్ శివ,టెన్ టీవీ మధు పసుపులేటి శ్రీధర్, ఎన్వీ, ఆంధ్ర జ్యోతి చక్రీ,బి.సాగర్,మాసా వెంకట రమణ, పారుపల్లి నవీన్,బెక్కం శ్రీను, ప్రవీణ్,లోవరాజు, నాగేశ్వర్రావు, పప్పు విజయ్,మూర్తి, ప్రజా పథం చిట్టిబాబు స్వామి , రామకృష్ణ, నానాజీ తదితరులు పాల్గొన్నారు

# చిన్నింపేట జీడిపిక్కల కార్మికులు ఉరివేసుకొని నిరసన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం చిన్నింపేట ఇంటర్ స్నాక్ క్యాషు కార్మికులు నిరసన శుక్రవారానికి 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు యాజమాన్య ,ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పరిశ్రమ మూసేసి కార్మికుల మెడలో ఉరితాడు బిగించారని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం కూడా చట్టపరమైన చర్యలు తీసుకోలేదని తక్షణమే ప్రభుత్వం స్పందించాలని కోరుతూ వారు మెడలో ఉరితాళ్ళు వేసుకొని శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ యాజమాన్యం చట్ట వ్యతిరేకంగా పరిశ్రమను మూసివేసి వెళ్లిపోవడం జరిగిందని దీనికి ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేవని దీనిపై అనుమతులు లేకుండా మూసివేసిన వారుపై కఠిన చర్యలు తీసుకుని కార్మికులకు ఉపాధి కాపాడాలని అన్నారు.పలుసార్లు అధికారులకు,నాయకులకు మొరపెట్టుకున్న వారిలో స్పందన ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు .తక్షణమే ప్రభుత్వం స్పందించి కార్మికులకు ఉపాధి కాపాడాలని ఉన్న పరిశ్రమను అవసరమైతే ప్రభుత్వం తీసుకొని నడిపించాలని అన్నారు.ఎ.వీరబాబు, గోవిందు,కృష్ణ రావు, ధర్మజీ,ఒ.దుర్గప్రసాద్,గోపి, లోవరాజు,శివ,జయలక్ష్మి, అన్నపూర్ణ, ఒ.దుర్గ,చంటి,శివాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ మీటింగ్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంల పురపాలక సంఘం పదో వార్డులో ఐదవ సచివాలయంల. అర్బన్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ మీటింగ్. 10వ వార్డు కౌన్సిలర్ అల్లవరపు నగేష్ అధ్యక్షతన 5వ సచివాలయంలో మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయానికి సంబంధించిన 10,11 వార్డు లలో వున్న ప్రజలు యొక్క ఆరోగ్యం, మరియు వార్డులో వున్న బాలింతలు వారికి సంభంచిన సమస్యలు, పోష్టికాహారం వివరాలు చర్చించటం మరియు ప్రతీ ఇంటిలో శానిటేషన్ సంబంధించిన అంశాలు మరియు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఇస్తున పోష్టికాహరం మరియు పిల్లలు కోసం టీచర్స్ తీసుకుంటున్న జాగ్రత్తలు కోసం ఈ సమావేశంలో చర్చించి వారికి సలహాలు సూచనలు ఇవ్వటం జరిగింది.

ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ రాయుడు శ్రీను బాబు, అడ్మిన్ గంగాధర్, హెల్త్ సెక్రటరీ భవానీ, వెల్ఫేర్ సెక్రటరీ వరలక్ష్మి, ఎడ్యుకేషన్ సెక్రటరీ వెంకటలక్ష్మి, మహిళా పోలీసు కళా,అంగన్వాడీ టీచర్స్ చంద్రా, భవానీ మరియు ఆశా వార్కర్ పాల్గొన్నారు

# గొల్లప్రోలు నగర పంచాయతీలో సిబ్బంది కొరత
## కుంటుపడుతున్న పుర పాలన

ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలు నగర పంచాయతీలో పలువురు అధికారులు, సిబ్బంది బదిలీపై వెళ్లడంతో సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పలువురు అధికారులు, సిబ్బంది బదిలీపై వెళ్లడంతో వీరి స్థానంలో ఎవరూ నియమితులు కాలేదు. దీనివల్ల పరిపాలనా పరంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నగర పంచాయతీ మేనేజర్ రాంప్రసాద్ బదిలీ పై వెళ్లి చాలా కాలం అయినా ఆయన స్థానంలో ఇంతవరకు ఎవరినీ నియమించలేదు. అలాగే రెవెన్యూ అధికారి, ఎ -1గుమాస్తా పోస్టులు కూడా ఖాళీగా ఉండటంతో వారి విధులను ఆర్ఐ నిర్వహిస్తున్నారు. అలాగే టిపిఓ, టీపీఎస్, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ తదితర పోస్టులు ఖాళీగా ఉండటంతో వారి విధులను ప్లానింగ్ సెక్రటరీశంకర్ నిర్వహించవలసి వస్తోంది. జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులు ఖాళీగా ఉండటంతో వారి విధులను ఇతర ఉద్యోగులు నిర్వహిస్తున్నారు.ఉన్న కొద్ది మాత్రం సిబ్బంది పైనే మొత్తం పని భారం పడడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయంలో బదిలీపై వెళ్లిన అధికారులు,సిబ్బంది స్థానంలో ఇతరులను నియమించాలని పలువురు కోరుతున్నారు.




# క్రీస్తు శాంతి సందేశా సువార్త ని ప్రపంచమంతా తెలియజేసే సువార్తకులదే

## యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆఫ్ రౌతులపూడి ఆధ్వర్యంలో పాస్టర్ ఫ్యామిలీ మెగా క్రిస్మస్ లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి రౌతులపూడి




రౌతులపూడి మండలం, బలరామపురం గ్రామంలో శుక్రవారం యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రౌతులపూడి మండలం వారు నిర్వహించిన "పాస్టర్స్ ఫ్యామిలీ మెగా క్రిస్మస్" కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని, క్రీస్తు శాంతి సందేశాలను ప్రపంచమంతా తెలియజేసే బాధ్యత సువార్తీకులదేనని అన్నారు. ఏ మత గ్రంథ సారాంశమైన ఒక్కటేనని అది సాటి మానవుల పట్ల ప్రేమ దయ కరుణ కలిగి ఉండాలని చెబుతాయని తెలిపారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మండల ఎన్డీయే కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి రిపోర్టర్లపై కూటమి నేతల దాడి దారుణం
## కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం, వేముల మండల కేంద్రం లో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కు వెళ్లిన సాక్షి టీవీ రిపోర్టర్ శ్రీనివాస్, కెమెరామెన్ రాము, సాక్షి పత్రిక విలేఖరి రాజారెడ్డి ల పై కూటమి నేతల దాడి దారుణమని కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మంగా వెంకట శివరామకృష్ణ డెంకాడ మోహన్ తప్పు పట్టారు.దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని, ఇది ఎంతమాత్రం సబబు కాదని, మీడియాపై దాడి చేస్తే ఎంతటివారినైనా కఠిన చర్యలు తీసుకోవాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో మీడియాపై దాడులు చేయడం అన్యాయమని కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ పేర్కొంది.

# ఘనంగా హనుమత్ వ్రతాలు

ప్రజాభూమి, గొల్లప్రోలు



హనుమత్ వ్రతాలను పురస్కరించుకొని గొల్లప్రోలు లోని గాంధీనగర్లో గల అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం వద్ద సామూహిక వ్రతాలు, ఏకాహ భజన కార్యక్రమం నిర్వహించారు.దుర్గాడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శివాలయంలో హనుమత్ వ్రత పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు దత్తు సోదరులు మహాగణపతి పూజ మన్యుసూక్తముతో దాసాంజనేయ స్వామికి అభిషేకము నాగవల్లి దళార్చన ,సింధూర పూజా కార్యక్రమాలు చేశారు. భక్తులు, ఆలయ సేవా సభ్యులుతో రామనామంతో ఆంజనేయ స్వామికి భజనలు చేశారు.

# పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నందు శ్రీమద్భగవద్గీత అష్టావధానం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న ఆశ్రమం శ్రీవిశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నందు కార్యక్రమంగీతా జయంతి సందర్భంగా డిసెంబర్ 14 వ తేదీ శనివారం కాకినాడ జిల్లా పిఠాపురం నందలి శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నందు శ్రీమద్భగవద్గీత అష్టావధానం, మరియు కవి పండితులకు సత్కార కార్యక్రమాలు నిర్వహించనున్నామని పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. పిఠాపురం రైల్వే ఫ్లై ఓవర్ వద్ద గల పీఠం ప్రధాన ఆశ్రమం నందు పీఠాధి పతి బ్రహ్మర్షి డాక్టర్ ఉమర్ ఆలీషా అధ్యక్షతన సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకూ ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యా లయానికి చెందిన అష్టావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు నేతృత్వంలో జరిగే ఈ అవధాన కార్యక్రమానికి నరసాపురం నకు చెందిన గురు సహస్రావధాని డాక్టర్ కడిమిళ్ల వరప్రసాద్ సంచాలకులుగా వ్యవరిస్తారని తెలిపారు. ఈ అవ ధాన ప్రక్రియలో లింగాల యాజ్ఞవల్క్య శర్మ, జోశ్యుల కృష్ణబాబు, అష్టావ ధాని కాకరపర్తి దుర్గాప్రసాద్, మార్ని జానకిరామ చౌదరి, దాయన సురేష్ చంద్రజీ, శతావధాని పోచినపెద్ది సుబ్రహ్మణ్యం, డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ (శిరీష కవి), సూరంపూడి వేంకట రమణలు పృచ్ఛకులుగా వ్యవహరిస్తారని వెల్లడించారు. అవధాన కార్యక్రమం సందర్భంగా నర్తన రుషి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ నేతృ త్వంలో పునః సృష్టి చేసిన ప్రాచీన ఆగమ సంప్రదాయ నర్తనం, ఆలయనృత్యముల ప్రదర్శన ఏర్పాటు చేసామని సూరిబాబు తెలిపారు. వందలాదిగా సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని అయన వెల్లడించారూ

# జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు పిఠాపురం చెందిన పి కృష్ణ ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్చరీ కోచ్ పి లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన అనగా రాజమహేంద్రవరంలోని నన్నయ యూనివర్సిటీలో నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ ఆర్చరీ పోటీలలో పిఠాపురం సిబిఆర్ కాలేజీలో బీకాం కంప్యూటర్స్ సెకండ్ ఇయర్ చదువుతున్న పిఠాపురం కి చెందిన పి కృష్ణ ఇండియన్ రౌండ్ ఇండివిడ్యువల్ ఆర్చరీ ఈవెంట్లో రజిత పథకం సాధించాడు ఈనెల 24 నుండి 27వ తారీకు వరకు ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లో జరుగుతున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొంటున్నట్లు కోచ్ పి లక్ష్మణరావు తెలిపారు

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలియజేసి అభినందించిన గోకవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపక బృందం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నుగోకవరం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కేఎస్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలేజీ ఆధ్యాపక బృందం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి వారి రజిత విగ్రహాన్ని జ్ఞాపికగా అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కేఎస్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ఆరంభంలో బుక్స్ పంపిణీ నిమిత్తం మా కాలేజీకి వచ్చిన ఎమ్మెల్యే ఇ క్కడ రోడ్లు చూసి చలించిపోయి వెంటనే సిమెంట్ రోడ్లు నిర్మాణానికి గ్రాంట్ శాంక్షన్ చేసి వెంటనే పనులు ప్రారంభించి సిమెంట్ రోడ్లు వేయించి ఈరోజు 500 మంది పిల్లలు బురదలో నడిచే పరిస్థితిని చక్కదిద్ది కాలేజీ లోపల మొత్తం సిమెంట్ రోడ్లు వేయించి కాలేజీ విద్యార్థుల ఉన్నతి కోసం కృషి చేసిన ఎమ్మెల్యేని ఈరోజు కలిసి అభినందనలు తెలియజేశామని అదేవిధంగా కాలేజీ కాంపౌండ్ వాల్, గ్రౌండ్ ఫిల్లింగ్ చేయించాలని కోరడం ఆయన వెంటనే స్పందించి కాంపౌండ్ వాల్ , గ్రౌండ్ ఫిల్లింగ్ రాబోయే రోజుల్లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారని ఇచ్చిన మాట నిలబెట్టుకునే గొప్ప మనసున్న వ్యక్తి మన శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అని వారు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, సిద్ధా పవన్ కుమార్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపక బృందం టి శ్రీనివాస్, పి సంధ్య, పి రేవతి లక్ష్మి, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండబాబుని సత్కరించిన యల్లమిల్లి ఆర్యవైశ్య ప్రముఖులు

ప్రజా భూమి జగ్గంపేట

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికయిన కొత్త కొండబాబు ని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు మామిడిపాక గోపి, మామిడిపాక రాజారావు, తమ్మన శ్రీరామచంద్రమూర్తి, తమ్మన వీర్రాజు గుప్తా, తమ్మన సతీష్, మామిడిపాక వెంకటరత్నం తదితరులు కొండబాబుని సన్మానించి అభినందనలు తెలియజేశారు. కొండబాబు సేవలకు తగిన గుర్తింపు లభించిందని ప్రభుత్వం ఆయనకు ఇచ్చిన డైరెక్టర్ పదవితో ఆర్యవైశ్యులకు న్యాయం జరిగేలా ప్రభుత్వానికి ఆర్యవైశ్యులకు వారధిగా ఆయన పని చేయాలని వారు కోరారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు, ముఖ్యమంత్రి చంద్రబాబు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# స్వామి శివానంద పరమహంస స్వామివారి జన్మదిన మహోత్సవములు

## హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణి

## పేదలకు, వృద్ధులకు నూతన వస్త్రాలు, అన్నదానం కార్యక్రమం..

ప్రజా భూమి జగ్గంపేట



జగంపేట మండలం మామిడాడ గ్రామంలో శ్రీ సదాశివానంద యోగ జ్ఞానాశ్రయము నందు బ్రహ్మర్షి సద్గురు పరమపిత వాల్మీకి శ్రీశ్రీశ్రీ స్వామి శివానంద పరమహంస వారి జన్మదినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణి ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం సిద్ధ విద్యార్ధిని విద్యార్థులు, యావన్మంది భక్తులు అఖండ జపములో పాల్గొని తరించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. గత 24 సంవత్సరాలుగా ప్రతి ఆట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పి బాబురావు తెలిపారు ఆశ్రమ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని నిర్వాహకులు కోరారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బ్రహ్మశ్రీ పస డుగుల బాబురావు, కోన బాబురావు బొడ్డేటి సుమన్, మామిడాడ గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేడు భీమేశ్వర స్వామి ఆలయంలో లక్ష పత్రి పూజ లక్ష కుంకుమార్చన!

**నంది వాహనంపై నగరోత్సవం.స్వామి వార్ల ప్రదోష కాలర్చన.**
**సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు.**
**సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారిణి భవాని వెల్లడి.**




ప్రజాభూమి, రామచంద్రపురం.

ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మార్గశిర శుద్ధ చతుర్దశి (పాషాణ చతుర్ధశి) శ్రీ స్వామి వార్ల జన్మ దినోత్సవం పురస్కరించుకుని శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిని అల్లు దుర్గ భవాని పేర్కొన్నారు . ఈసందర్భంగా శనివారం ఉదయం 4:30 గంటలకు సుప్రభాత సేవ మేలుకొలుపు ఉదయం 5:00 గంటలకు తీర్థపుబింది ప్రాతఃకాలార్చన ఉదయం 5:30 గంటలకు వార్షిక లక్షపత్రి లక్షకుంకుమ పూజకు ఆలయ అర్చకులుచే కార్యనిర్వహణాధికారిణి దుర్గ భవాని, స్థానిక శాసనసభ్యులు మంత్రి వాసంశెట్టి సుభాష్ లచే సంకల్పం గణపతి పూజ మహాన్యాసం ఏకాదశ రుద్రాభిషేకం అనంతరం శ్రీస్వామి వార్లకు లక్షపత్రి పూజ శ్రీ అమ్మ వారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలోపారు.ఉదయం 9 గంటలకు అంగరంగ వైభవంగా స్వామి వారు నందివాహనం పై నగరోత్సవం ,మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వార్ల మహానివేదనం , సాయంత్రం 7:30 గంటలకు మండపం నందు స్వామి వార్ల ప్రదోష కాలార్చన మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.రాత్రి 9:30 గంటలకు నీరాజన మంత్రపుష్పములు కవాట బంధనం కార్యక్రమాలు జరుపనున్నట్లు తెలిపారు కావున భక్తులు గమనించి శ్రీ స్వామి వార్ల అమ్మ వార్లను దర్శించి వారి కృపకు పాత్రులు కావలిసింది గా ఈసంధర్భంగా సహాయ కమిషనర్ , కార్యనిర్వహణాధికారిణి దుర్గా భవాని కోరారు.

# సినీ నటుడు మోహన్ బాబును అరెస్ట్ చేయాలని జర్నలిస్టుల నిరసన

**తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన శంఖవరం జర్నలిస్టులు**




ప్రజాభూమి శంఖవరం : నిత్యం సమాజ హితం కోరుకుంటూ, సమాజంలోని మంచి, చెడులను ప్రపంచానికి చాటి చెబుతూ, ఫోర్త్ ఎస్టేట్ గా పేరొందిన జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మంచు మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలని ది శంఖవరం ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. ది శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేళంగి హరినాథ్,కార్యదర్శి గుండ్ర శివ గణేష్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శుక్రవారం శంఖవరంలో ర్యాలీ చేసి, తహశీల్దార్ పోతురాజుకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ మంచు మోహన్ బాబు జర్నలిస్టులపై చేసిన, చేయించిన దాడి చాలా అమానుషమని, ఇది ప్రతి ఒక్కరినీ భయకంపితులను చేసే రీతిలో ఉందన్నారు. సమీపంలోనే పోలీసులు ఉండి కూడా చేష్టలుడిగి చూసారుగాని, ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండించి తక్షణమే మోహన్ బాబును అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో జర్నలిస్టులు బోట్ల లోవరాజు, రేలంగి దొరబాబు, పులి రాధాకృష్ణ, యు వెంకటరమణ, బైరా రామారావు, సకిరెడ్డి గోవిందు, బత్తిన తాతాజీ, పర్వత రామకృష్ణ, నక్క గంగా నాగేశ్వరరావు, దూది సూర్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహితను ఇబ్బంది పాలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**కిర్లంపూడి ఎస్సై జి సతీష్**



ప్రజా భూమి, కిర్లంపూడి

కిర్లంపూడి మండలం కృష్ణ వరం గ్రామానికి చెందిన వివాహిత 25 సంవత్సరముల వయసు గల అనామిక ను ఒక వ్యక్తి తన కోరిక తీర్చమని వెంటబడి వేధిస్తూ ఆమె నిరాకరించి నప్పటికీ ఆమె ను రకరకాలుగా ఇబ్బంది పెడుతూ తన కోరిక తీర్చుకోవడానికి ప్రయత్నించి నందుకు అదే గ్రామానికి చెందిన రమణ వయస్సు 30 సంవత్సరముల అనే వ్యక్తిని అరెస్టు చేసి ప్రత్తిపాడు కోర్టు లో ప్రవేశపెట్టగా అతనికి 15 రోజుల పాటు రిమాండ్ విధించడం జరిగింది. అతనిని ప్రత్తిపాడు సబ్ జైల్ కు తరలించడం జరిగింది. కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్ కిర్లంపూడి ఎస్సై సతీష్, హెడ్ కానిస్టేబుల్ చక్రవేణి మరియు సిబ్బంది వెంటనే స్పందించినారు. ఎస్ఐ సతీష్ గారు ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగింది.

# నేడే జాతీయ లోక్ అదాలత్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో జాతీయ లోక్ అదాలత్**
**రెండవ శనివారం ఉదయం 10 గంటల నుంచి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని కోర్టుల యందు ఈ నెల రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుననీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.జాతీయ లోక్ అదాలత్ నిర్వహించే కోర్టులు ఈ విధంగా ఉన్నాయిరాజమహేంద్రవరం అమలాపురం కాకినాడ పెద్దాపురం పిఠాపురం రామచంద్రపురం రాజోలు ఆలమూరు తుని ముమ్మిడివరం కొత్తపేట ప్రత్తిపాడు అనపర్తి రంపచోడవరం అడ్డతీగల ఈ జాతీయ లోక్ అదాలత్ నందు, కోర్టులలో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింపబడునని పేర్కొన్నారుకావున కక్షిదారులందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని జిల్లా వ్యాప్తంగా జరుగు జాతీయ లోక్ అదాలత్ శనివారం ఉదయం 10 గంటల నుండి తమ యొక్క కేసులను ఆయా కోర్టుల నందు పరిష్కరించు కోవలసినదిగా ఆ ప్రకటన లో తెలియ జేయడమైనది.

# ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారు!రైతులకు తక్షణం ఇన్పుట్ సబ్సిడీ చెల్లించాలి.

**పిల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అమలాపురం ర్యాలీ .**

ప్రజాభూమి రామచంద్రపురం.



కూటమి ప్రభుత్వం కల్లబొల్లి కబుర్లతో గద్దెనెక్కి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఎమ్మెల్సీ రామచంద్రపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ పేర్కొన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం వైసీపీ శ్రేణులు ఛలో అమలాపురం తరలి వెళ్లారు. రామచంద్రపురం పట్టణంలో గల వైసీపీ కార్యాలయం నుంచి సూర్యప్రకాష్ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. రామచంద్రపురం నుండి అమలాపురం కార్లు, బైకులు తో బయలుదేరి వెళ్లారు. ర్యాలీని సూర్య ప్రకాష్ ఊపి ప్రారంభించారు. నియోజకవర్గంలో కాజులూరు,కె.గంగవరం రామచంద్రపురం రూరల్,మండలాలనుంచి కూడా ఇన్చార్జి సూర్యప్రకాష్ పిలుపుతో భారీగా వైయస్సార్సీపి శ్రేణులు అమలాపురం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రైతులకు జరుగుతున్న అన్యాయానికి,

రైతులను మోసం చేసిన విధానం పట్ల కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడానికి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ప్రజలకు అనేక హామీలు ఇచ్చారన్నారు. ఆ హామీలు నెరవేర్చకుండా కూటమి నాయకులు మోసగించారని ఈసందర్భంగా ఆయన విమర్శించారు. రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో అమలాపురం పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి అమలాపురం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇన్ సబ్సిడీ రూపంలో రూ 20 వేల రూపాయలు అందిస్తానని చెప్పి మోసగించిందని అన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రతి పంటకు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేశారని గుర్తు చేసారు. ఇన్సూరెన్స్ ప్రీమియంను అప్పట్లో తమ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు .ప్రస్తుతం పంట పనులకు కూలీలు దొరకని పరిస్థితులు నెలకొన్నాయని అందుచేత యాంత్రీకరణ విధానం అమలు చేసి తద్వారా రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు దాటిన నేటికీ జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పులను ఎంచడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలిస్తోందన్న విషయాన్ని మర్చిపోకూడదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పిదాలపై మాట్లాడుతున్నారని, ఆయన చేసిన తప్పులు వల్లే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని అనుకుంటున్నందున చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని పేర్కొన్నారు. హామీల విషయంలో మోసం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలందరి తరపున ప్రతిపక్ష పార్టీగా వైఎస్సార్సీపి అండగా నిలబడుతుందన్నారు. ప్రజల తరపున పోరాటం చేసి అధికార పక్షం చేస్తున్న తప్పులను ఎండగడతామని అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గాదంశెట్టి శ్రీధర్, పెంటపాటి శ్రీనివాస్, పిల్లి కృష్ణమూర్తి, వనుం వెంకట సుబ్బారావు, మట్ట ఆదినారాయణ, చిన్నారి, మాతా మురళి, పోల్నాటి ప్రసాదు, జడ్పీటీసీలు , ఎంపీపీలు, పలువురు వైసిపి నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రకాలువ ఆధునీకీకరణకు చర్యలు చేపట్టాలి : కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ పురందేశ్వరి విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఎర్రకాల్వ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఎత్తిపోతలను పటిష్టపరిచి, డ్రైనేజీని మెరుగుపరిచి, రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ప్రాజెక్టును ఆధునీకరించాలని, తద్వారా వరదలను నిరోధించాలని కేంద్ర ప్రభుత్వానికి రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి శుక్రవారం ఒక విజ్ఞప్తి చేసారు.ఈమేరకు 377 రూల్ ప్రకారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ఇచ్చి, రికార్డు చేయించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన కొంగువారిగూడెం గ్రామంలో శ్రీ కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువగా పిలిచే ఈ ప్రాజెక్ట్ 1976లో ప్రారంభమైనప్పటి నుంచి కీలకమైన జల వనరుగా ఉంటూ, 24,700 ఎకరాల భూమి సాగుకి దోహదపడుతోందని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్ట్, 185 కిలోమీటర్లు విస్తరించి ఉప్పుటేరులో కలిసే ఎర్రకాల్వ పై నిర్మించగా, ఇందులో 2.73 కిలోమీటర్ల పొడవైన ఎర్త్ డ్యామ్, స్పిల్వే రెగ్యులేటర్, కాలువల నెట్‌వర్క్‌తో కూడిన వ్యవస్థగా ఉంటూ, ఈ ప్రాంత వ్యవసాయం సమర్ధవంతంగా సాగడానికి కీలకపాత్ర పోషిస్తోందని ఆమె వివరించారు. అయితే 2018లో వచ్చిన తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలు ఈ ప్రాజెక్ట్ మౌలికసదుపాయాల్లో ఉన్న లోపాలను వెలుగులోకి తెచ్చాయని, వరదనీరు రిజర్వాయర్ సామర్థ్యాన్ని మించి చేరి, రైతుల జీవనోపాధి, వ్యవసాయ భూములను, నిర్మాణాలను నాశనం చేసిందని, ఈ సమస్య లను పరిష్కరించడానికి చేపట్టిన చర్యలు ఇప్పటికీ పూర్తికాలేదని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. అందువల్ల, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను ఆధునీకరించి, వరదల నుంచి రక్షించేలా మార్పులు చేయాలని, తద్వారా గట్టు బలపరిచే పనులు, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ప్రజల జీవనోపాధిని రక్షించడానికి, వ్యవసాయానికి స్థిరత్వం కల్పించడం ద్వారా ఈ ప్రాంతంలో ఆర్థిక స్థిరత్వానికి ఇది చాలా అవసరమని ఆమె వివరించారు. ఇటీవల వరదల వలన కలిగిన ఇబ్బందులను ఎంపీ పురందేశ్వరి ప్రత్యక్షంగా పరిశీలించిన నేపథ్యంలో కేంద్రానికి ఆమేరకు నివేదించారు.

# సంక్షేమ, అభివృద్ధి లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం అవ్వాలి

**జిల్లా అధికారులు మరింత సమర్ధవంతంగా అమలకు కృషి చేయాలి**
**స్వర్ణ ఆంధ్ర ఏ 2047 దిశగా అడుగులు వేద్దాం**
**- జెసి చిన్న రాముడు**





ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలను సమర్ధవంతంగా చేపట్టడం కోసం సంతోషమైన, ఆరోగ్యవంతమైన రాష్ట్రమే లక్ష్యంగా మనమందరం పునరంకితం అవుదామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జరిగిన "స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 "ప్రత్యక్ష ప్రసారం ను జిల్లా అధికారులతో కలిసి వీక్షించడం జరిగింది ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, స్వర్ణ ఆంధ్ర ఏ 2047విజన్ లాంఛనంగా . రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయి కార్యక్రమం విజయవాడలో నిర్వహించడం జరిగిందన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి లక్ష్యం రాష్ట్ర స్థాయిలో దిశా నిర్దేశనం చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. అందులో భాగంగా పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం %డ% మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత , రైతు – వ్యవసాయ సాంకేతికత , ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్) , శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర సాధన అన్ని దశలలో సమగ్ర సాంకేతికత అభివృద్ధిలో మనందరం పునరంకితం అవుదామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, కేఆర్ఆర్సి ఎస్డిసీ డి. ఎస్. భాస్కర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, అంగన్వాడి సూపర్వైజర్లు , స్వచ్ఛంధ సంస్థలు ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, పాల్గొన్నారు.

# సినీనటుడు మోహన్ బాబు పై చర్యలకు జర్నలిస్టులు డిమాండ్!

**రామచంద్రపురంలో జర్నలిస్టులు ఆద్వర్యంలో నిరసనలు.**
**జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్.**
**ఆర్డీవో, డిఎస్పీ లకు వినతిపత్రాలు అందజేత.**





ప్రజాభూమి, రామచంద్రపురం.

సినీనటుడు మోహన్బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామచంద్రాపురంలో జర్నలిస్టుల సంఘాలు, ప్రజాసంఘాలు నాయకులతో సంయుక్తంగా ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈమేరకు శుక్రవారం రామచంద్రపురం పట్టణంలో టి వి -9 ప్రతినిధి రంజిత్ పై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేసి గాయపర్చడాన్ని నిరసిస్తూ ఆర్డీ ఓ కార్యాలయం వద్ద నిరసనతోకూడిన ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ టివి 9 ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన మోహన్ బాబు, అతని అనుచరుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలిని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలిని,మీడియాపై చేసిన దాడిని ప్రాజాస్వామ్యంపై దాడిగా ఈసంధర్బంగా ఖండించారు.మోహన్ బాబు కు ఇచ్చిన డాక్టరేట్ ను రద్దు చేయాలని,జర్నలిస్టుల ఐక్యత వర్ధిలాలి అంటూ నినాదాలు చేసారు. అనంతరం రామచంద్రపురం ఆర్డీ ఓ డి. దేవరకొండ అఖిలకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.అదే విధంగా రామచంద్రపురం డి ఎస్పీ బి. రామకృష్ణకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రా నిక్ ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు సంయుక్తంగా పాల్గొన్నారు.

# రైతులు రెవిన్యూ సదస్సులు వినియోగించుకోవాలి!డిప్యూటీ తాసిహల్దార్ శ్రీనివాస్.

## కోలంక రెవెన్యూ సదస్సులో 24 దరఖాస్తులు.

ప్రజాభూమి ,రామచంద్రపురం.




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ రెవిన్యూ సదస్సులు భూ సమస్యలు పరిష్కార వేదికగా రైతులు వినియోగించుకోవాలని కాజులూరు డిప్యూటీ తాహసిల్దార్ ముమ్మిడి శ్రీనివాస్ పేర్కొన్నారు.నాల్గవ రోజు కాజులూరు మండలం కోలంక గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కోలంక, నామవానిపాలెం, పెదలంక,గ్రామాలకు చెందిన 24 దరఖాస్తులు వచ్చినట్లుగా ఆయన తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రీసర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. చనిపోయిన పట్టాదారులను గుర్తించి మ్యుటేషన్ చేయించడం, భూ ఆక్రమణలు, జాయింట్ ఎల్ పి ఎం సబ్ డివిజన్లో టైటిల్ డీడ్ సమస్యలపై రైతులు నుండి దరఖాస్తులను గ్రామసభల్లో స్వీకరించడం జరుగుతుంద న్నారు. ముందుగా డిప్యూటీ తాహసిల్దార్ ,రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామల సర్పంచ్ లతో గ్రామంలో పలుచోట్ల పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో మ్యుటేషన్స్-14 మొబైల్ఆధార్ సీడింగ్-2 ఎఫ్ లైన్ 7 ఇతర సమస్యలు కొరకు ఒకటి, మొత్తం -24 దరఖాస్తులు వచ్చినట్లు శ్రీనివాస్ తెలియజేశారు . సర్పంచులు భూపతి రాజు వెంకట సూర్యనారాయణ రాజు, తిరువూరు పార్వతి, గుబ్బల మౌనికానాగరాజు, జనసేన కాజులూరు మండల అధ్యక్షులు బోండా వెంకన్న,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు, విఆర్వోలు దేగల సుబ్రహ్మణ్యం, టీ ధరణి, ప్రియాంక, మండల సర్వేయర్ కే సూర్యనారాయణ మూర్తి,పలువురు విలేజ్ సర్వేర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి



# ప్రజెంటేషన్ బాగుంది అవుట్ కమ్ లేదు

## కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య

ప్రజా భూమి,కడప సిటీ :



బుధ, గురువారాలలో అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ అధికారుల నుద్దేశించి పై విధంగా వ్యాఖ్యనించారన్నారు.శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కడప నగర కోఆర్డినేటర్ బండి జకరయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల స మస్యలను పరిష్కరించడంలో కూటమిప్రభుత్వం విఫల మైందని సాక్షాత్తు చంద్రబాబు మాట లుబట్టిఆయన అంగీకరించారన్నారు. ప్రజలనుంచి అందుతున్న ఫిర్యాదుల పరిష్కారంలో వేగం లేదని సాక్షాత్తు చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆరోపించారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ నెల నుం డి నవంబర్ వరకు 1.69 లక్షల ఫిర్యాదులు వస్తే వాటిలో 30% పెండింగ్లో ఉన్నాయన్నారు.మండల స్థాయిలో ఉన్న అధికా రులు, గ్రామ,వార్డు సచివాల యాల అధికారులు, సిబ్బంది ఏం చేస్తున్నరని ఆయన మం డిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా రే వెన్యూ సదస్సులు జరుగుతు న్నాయని,వాటిని తూతూ మ ంత్రంగా నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ వివాదాలపై రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నాటికి 98 వేల ఫిర్యాదులు అందాయన్నారు. దీన్ని బట్టి చూస్తే మండల స్థా యి అధికారులు పనిచేయన ట్టుగా భావించాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తే వాస్తవాలు తెలుస్తాయని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రఫీఖ్ ఖాన్ పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా వదిలేయడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్న ఆవులు,గేదెలు

## బహిరంగంగా వదలకూడదని చాటింపు వేసిన పంచాయతీ అధికారులు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



గోవులను స్వేచ్ఛగా గ్రామంలో వదలడం వల్ల రహదారి పైకి వచ్చి వాహనదారులకు తీవ్రంగా ఆటంకం కలిగిస్తున్నా యని ,రోడ్డుకు అడ్డంగా వస్తూ ఉండడంతో ప్రమాదాల బారిన పడి మృతి చెందుతున్నాయని ఆవులను, గేదెలు, పందులను, మేకలు, యజమానులు వాటిని సంరక్షించే బాధ్యత యజమానులపై ఉందని శుక్రవారం నాడు పంచాయతీ అధికారులు చాటింపు వేయించారు పెంపుడు జంతువులను గోవులను బహిరంగంగా వదిలేస్తే అవి పంట పొలాల పై పడి పంటలు నాశనం చేయడంతో పాటు రాత్రి సమయంలో రహదారికి అడ్డంగా రావడం వల్ల వాహనాదారులు ప్రమాదాలు గురవుతున్నారని ఒక్కోసారి జంతువులు వాహనాల కింద పడి మృతి చెందుతున్నాయని ఇటీవల రోడ్లపై వచ్చిన ఆవులను వాహనాలు ఢీ కొనడంతో అవి మృతి చెందడం జరిగింది దీనిపై స్పందించిన సర్పంచ్,శ్రద్ధ చూపించి పంచాయతీ అధికారులతో కలిసి చర్చించిన అనంతరం గ్రామంలో చాటింపు వేయించారు జాతీయ రహదారిపై పగలు, రాత్రి తేడా లేకుండా అవి అడ్డంగా పడుకోవడంతో ఎమర్జెన్సీ వాహనాలైనా 108, వాహనాలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రనుకులు అవస్థలు పడుతున్నారు యజమానులు ఆవులను వారు సంరక్షించుకోవాలని లేని ఎడల వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరిస్తూ ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించండి

## రికార్డులు పరిశీలించిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవిబాబు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ప్రతి శుక్రవారం ఫ్రైడే పాటించాలని గ్రామాలలో వైద్య సిబ్బంది పర్యటించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని కాంచిన నీటిని సేవించాలా సలహాలు సూచనలు ఇవ్వాలని ప్రతి శు క్రవారం నీటి క్యా కర్ లను శుభలపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవిబాబు అన్నారు ఒంటిమిట్ట చిన్న కొత్తపల్లి గ్రామాలలో పర్యటించి 104 వైద్య సేవలను పరిశీలించారు ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందుతున్నాయా లేదా అన్నదానిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు అలాగే రోగులకు అందజేసే మందులను,రికార్డులను పరిశీలించడం జరిగింది అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు నాణ్యమైన భోజనం విద్యార్థులకు బోధించాలని సూచించారు శుభ్రమైన నీటిని విద్యార్థులకు అందించాలని అన్నారు ఏఎన్ఎం, ఏ ఎస్ హెచ్ ఓ లకు సలహాలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమ శ్వేత, సూపర్వైజర్ భాష వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాలల సింహగర్జనకు తరలి రావాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు. ఈనెల 15వ తేదీ ఆదివారం జరగబోవు మాలల మహా సింహగర్జనకు రాష్ట్రంలో ప్రతి ఒక్కరు తరలి రావాలిని . అఖిలభారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గుంటూరు నగరం హౌసింగ్ బోర్డ్ కాలనీ సీతారాం టౌన్షిప్ ఎదురుగా ఈనెల 15వ తేదీన ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఎస్సీ వర్గీకరణ క్రిమిలేషన్ పద్ధతి వ్యతిరేకంగా మాలల సింహగర్జన జరుగుతున్నందువలన రాష్ట్రంలోని లక్షలాదిమంది తరలివచ్చి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి. అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు. ఇండ్ల చరణ్. ముత్యాల చిన్న రాయుడు. ముత్యాల ప్రసాద్. జడ్పిటిసి. కే బాబు. ఎన్ రాజశేఖర్. జల్లి శంకరయ్య. ఎన్ వీరయ్య. జె. పోలయ్య. దళిత సంఘం నాయకులు

# చెస్ పోటీలలో వేంపల్లి శ్రీ చైతన్య ప్రతిభ

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ పోటీలలో వేంపల్లి శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ నెల 12వ తేదీన నంద్యాలలోని శ్రీరామ కృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అండర్- 14 బాలికల విభాగంలో టి.తనుశ్రీ మూడవ ర్యాంకు సాధించారన్నారు. అలాగే అండర్- 16 ఓపెన్ కేటగిరీలో టీ. కౌశిక్ ఆరో ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. విద్యార్థులను ప్రశంసిస్తూ బహుమతులను అందజేశారు మరింత ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల కరస్పాండెంట్ తో పాటు మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి లు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

# అర్హులైన పేదలకు రెండు ఎకరాల సాగు భూమి పంచే వరకు పోరాటం చేస్తాం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య, డి హెచ్ పి ఎస్, డీడీకేఎస్ ఆధ్వర్యంలో బద్వేలు ఆర్.డి. ఓ కార్యాలయం వద్ద జరుగు ధర్నాలు జయప్రదం చేయండి.ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ , డి హెచ్ పి ఎస్ వెంకటరమణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ , జాకోబ్ , బ్రహ్మయ్య లు కరపత్రాలు గ్రామాలలో పంపిణీ చేసి, ఆర్డిఓ ఆఫీస్ వద్దకు, ప్రజలందరూ సిద్ధం కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూడీకేటి మాఫియా కనసన్నుల్లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి జిల్లాలో అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేదలకు సాగు భూమి, సాధించేవరకు పోరాటం చేస్తామని తెలిపారు డిసెంబర్ 16వ తేదీ న స్థానిక బద్వేల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద జరుగుతున్న ధర్నా ను విజయవంతం చేయాలని ప్రజలందరూ కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానాన్ని కట్టుబడి ఉండాలని వారు కోరారు .

ఎన్నికల ముందు పాలక ప్రభుత్వాలు అర్హులైన కి రెండు ఎకరాల సాగు భూమి, ఇంటి స్థలము, అర్హులైన వారికి న్యాయం జరగడం లేదన్నారు. అధికార పార్టీ నేతల కనుసన్నల్లో డీకేటి మాఫియా కు వత్తాసు పలుకుతూ రెవిన్యూ రికార్డులు తారుమారు చేసి, విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, అసైన్డు, దేవాలయ, ఈనామ్, వక్ఫ్ బోర్డు భూములనే కాకుండా స్మశానాలు కూడా ఆక్రమించుకొని అమ్ముకొని సొమ్ము చేసుకునేందుకు అడ్డగోలు అనుమతులు మంజూరు చేస్తున్నారని వారు ఆరోపించారు. నిషేధిత భూముల జాబితా నుండి 22 ఏ చట్ట సవరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో పేదలను శాశ్వతంగా భూమికి దూరం చేయాలనే ఆలోచన ప్రజలు తిరస్కరించారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా అలాంటి తప్పు చేయరాదన్నారు. రీ సర్వే, 22ఎ చట్ట సవరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలయితే ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, వ్యవసాయ కూలీల చేతిలో ఉన్న భూములు కోల్పోయి ఒక్క ఎకరా భూమి కూడా మిగలదు.

ఆర్థిక, రాజకీయ, సామాజిక వివక్షతకు గురవుతున్న వర్గాలకు జీవితంలో స్వంత ఇండ్లు, సాగుభూమి సాధించి ఆత్మగౌరవంతో జీవించాలన్న లక్ష్యం నెరవేరడంలేదు.

గత వైయస్ఆర్ పాలనలో అసైన్మెంట్ కమిటీ నిర్వహించి అర్హులైన పేదలకు భూ పంపిణీ జరగపోవడం విచారకరం అన్నారు.

పేదవాడికి సాగు భూమి పంపిణీకి నిరాకరిస్తున్న అధికారులు భూ బదలాయింపుల పేరుతో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకున్నారని అలాంటి అధికారుల భరతం పట్టి రెవిన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. భూమి లేని నిరుపేదలను గుర్తించి సాగు భూమి పంపిణీ చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# గండి క్షేత్రంలో భక్తీ శ్రద్ధలతో హనుమత్ వ్రతం

ప్రజాభూమి, వేంపల్లె



చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రం లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తీ శ్రద్ధలతో హనుమత్ వ్రతం నిర్వహించామని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఆలయంలో ఉదయాన్నే స్వామివారికి అభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన, నివేదన అనంతరం మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. హనుమత్ వ్రతంలో భాగంగా ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వాముల నేతృత్వంలో అనుజ్ఞ, విష్వక్సేనారాధాన, వాసుదేవ పుణ్యాహవచనం, రక్షాబంధన ధారణ, పంపానది కలశ స్థాపన, శ్రీ వీరాంజనేయ స్వామి కలశ స్థాపన, రిత్విక్ వరణం, హోమం పూర్ణాహుతి గోష్టి తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. హనుమత్ వృతం తిరుమలకు చెందిన పాంచారాత్రాగమ పండితులు బీవీ. రామానుజాచార్యులు వారి శిష్య బృందంచే వేద మంత్రోచ్చ రణతో నిర్వహించామని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ పాలక మండలి మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎఫ్ సి ఎన్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత దుస్తుల పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్లలోని చిత్తా శౌరిరెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో టేకూరుపేట, చెన్నారెడ్డిపల్లె ఆర్. సి. ఎం. చర్చ్ లవిచారణ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు 215 మందికి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ఎల్. ప్రసాదరెడ్డి, జి శ్రీకాంత్ రెడ్డిలు వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నిరుపేద వృద్ధులు పండుగలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో వారికి ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్. జోసెఫ్ రాజ్, రెవరెండ్ ఫాదర్. బాలస్వామి మరియు ఉపదేశులు, గ్రామాల నుంచి వచ్చిన వృద్ధులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా గండి సునీల్ కుమార్ ఎన్నిక

ప్రజా భూమి బ్రహ్మంగారి మఠం:



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం బ్రహ్మంగారిమఠం మండలంలో ఏర్పాటుచేసిన ఐదవ మండల మహాసభలలో నూతన కమిటీని కార్యదర్శి 11 మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శివకుమార్ తెలిపారు ఈ సందర్భంగా స్థానిక సుందరయ్య భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో ఐదవ మండల మహాసభలు జయప్రదంగా ముగిశాయని ఈ మహాసభల్లో బ్రహ్మంగారిమఠం సిపిఎం మండల కార్యదర్శిగా గండి సునీల్ కుమార్ ను కమిటీ సభ్యులుగా సానా గోవిందు,గండి గురయ్య,బడబాగ్ని రవణమ్మ,బి.హరి,దాసరి సుబ్బమ్మ,ఎర్రంపల్లి అజయ్ కుమార్,బైరి ప్రసాద్,రెబ్బా నర్సింహులు, లక్ష్మీనారాయణ ను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నదని వారు తెలిపారు.ఈ సందర్భంగా నూతన సిపిఎం మండల కార్యదర్శిగా ఎన్నికైన గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నాకు ఈ పదవి బాధ్యతను అప్పగించిన జిల్లా కార్యవర్గానికి,మండల కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని నాకు అప్పజెప్పిన బాధ్యతతో నేను సిపిఎం పార్టీని బలోపేతం చేసి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

## -సాక్షి మీడియా ప్రతినిధులపై దాడి హేయమైన చర్య

ప్రజాభూమి,వేముల



విధినిర్వహణలో భాగంగా విధులు నిర్వహిస్తున్న తమ పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సాక్షి వేముల రిపోర్టర్ రాజారెడ్డి, సాక్షి టీవీ కరస్పాండెంట్ శ్రీనివాసులు, సాక్షి టీవీ కెమెరామెన్ రాముల లు ఆర్కే వ్యాలీ సిఐ ఉలసయ్య ,వేముల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ లకు పిర్యాదు చేశారు.వేముల మండలంలో నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ కవరేజ్ చేసేందుకు శుక్రవారం ఉదయం వెళ్లిన సాక్షి వేముల రిపోర్టర్ రాజారెడ్డి, సాక్షి టీవీ కరస్పాండెంట్ శ్రీనివాసులు, సాక్షి టీవీ కెమెరామెన్ రాములపై రాళ్లతో దాడి చేసి చొక్కాలు చించడం,కెమెరా లను,సెల్ ఫోన్ లను పగలకొట్టడం హేయమైన చర్య అని అలాంటి వాటికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.వారు లిఖితపూర్వక పిర్యాదు చేశారు.జర్నలిస్టులపై దాడులు అమానుషం, జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి, జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయం పై ఆర్కే వాలి సిఐ ఉలసయ్యా ను వివరణ కోరగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తాం అన్నారు.

# జర్నలిస్టులపై దాడిని ఖండించిన పులివెందుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు

ప్రజాభూమి, పులివెందుల

వేములలో సాక్షి జర్నలిస్టులపై దాడికి నిరసనగా పులివెందుల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట పులివెందులప్రింట్ అండ్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు ఆర్డిఓ కార్యాయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇన్చార్జ్ ఆర్డిఓ చిన్నయ్య కు వినతిపత్రం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప సాక్షి కరస్పాండెంట్ శ్రీనివాస్ వేముల సాక్షి జర్నలిస్టు రాజారెడ్డి,కెమెరా మ్యాన్ రాము ల పై దాడికి పాల్పడటం హేయమైన చర్య అని దాడికి పాల్పడిన వారి పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.జర్నలిస్టుల పై దాడికి పాల్పడితే చట్టపరంగా పోలీసులు కఠినంగా వ్యవహరించాల ని వారు అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఎటువంటి స్వార్థం లేకుండా నిరంతరాయంగా కష్టపడి పని చేస్తున్న వారిపై ఇలా దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రజా శ్రేయస్సు కోసం నిరంత రాయంగా కష్టపడి పనిచేస్తున్న జర్నలిస్టులపై మరోసారి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుం డా ప్రభుత్వాలు కూడా కఠినంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.



# కదిరి సీఐ నారాయణరెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## విధులు బహిష్కరించి నిరసన తెలిపిన లాయర్లు

ప్రజాభూమి, పులివెందుల



కదిరి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిఐ నారాయణరెడ్డి, రామకృష్ణ అనే వ్యక్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పులివెందుల లాయర్లు నరసింహారెడ్డి, కిషోర్, ప్రతాపరెడ్డి,, గజేంద్ర నాథ రెడ్డి, తులసి రాములు తో పాటు మరి కొంతమంది లాయర్లు శుక్రవారం కోర్టు వద్ద విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు కదిరి సీఐపై చర్యలు తీసుకోవాలని డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి మురళి నాయక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 12వ తేదీ లాయర్ గజేంద్ర క్లైంట్ కు నోటీసు పంపించాడు. నోటీసు ఫోర్జరీ చేశాడని సీఐ నారాయణరెడ్డి లాయర్ కు ఫోన్ చేసి చెప్పారు. ఫోర్జరీ విషయం నాకు తెలియదని లాయర్ గజేంద్ర సిఐ కి చెప్పాడు.దీంతో సీఐ నారాయణరెడ్డి లాయర్ గజేంద్రపై కేసు నమోదు చేస్తున్నారని చెప్పి బెదిరించాడు నాకు తెలిసిన వ్యక్తికి నోటీసు పంపుతావా, నీ అంతు చూస్తా నీ పై థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తానని బెదిరించారాని వారు తెలిపారు .ఈ విషయంపై పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ని కలిసి కదిరి సిఐ నారాయణ రెడ్డి పైన మరో వ్యక్తి రామకృష్ణ పైన కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిఎస్పీకి వినతిపత్రం సమర్పించినట్టు వారు తెలిపారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# గలిబిపల్లెలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని గలిబి పల్లి గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణానికి టిడిపి నాయకులు ఈడిగ శివశంకర్ భూమి పూజ చేశారు. గలిబి పల్లి గ్రామంలో పలు సంవత్సరాలుగా ప్రధాన రహదారి నుండి గంగమ్మ గుడి వరకు మట్టి రహదారి ఉండేదన్నారు. గుంతల మయమై వర్షాకాలంలో నడిచేందుకు కూడా ఇబ్బందిగా ఉండేది అన్నారు. ఈ పరిస్థితుల్లో విషయాన్ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే 10 లక్షల రూపాయలు సిసి రహదారి నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. సిసి రహదారిని శుక్రవారం ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందని ఈడిగ శివశంకర్ పేర్కొన్నారు. రహదారి మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే బాలకృష్ణకు, కన్వీనర్ జయప్ప, టిడిపి నాయకులకు గలిబి పల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు పోరుబాటకు తరలిన లేపాక్షి మండల వైకాపా నాయకులు.

ప్రజాభూమి, లేపాక్షి



సత్య సాయి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రైతు పోరుబాట కార్యక్రమానికి లేపాక్షి మండలం నుండి వైకాపా మండల కన్వీనర్ నారాయణస్వామి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వందల సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు పోరుబాట కార్యక్రమం అన్ని కలెక్టరేట్ల ముందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండలం నుండి పలు వాహనాల్లో వందల సంఖ్యలో లేపాక్షి మండలం నుండి వైకాపా నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు , ప్రభాకర్ గౌడ్ ,చలపతి, జీకే ప్రభాకర్ ఈడిగ శ్రీనివాసులు, ఈడిగ మోహనలతో పాటు పలువురు వైకాపా నాయకులు తరలి వెళ్లారు.

# డాక్యుమెంట్లు సమర్పించిన వెంటనే నష్టపరిహారం చెల్లిస్తాం

## -మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



హిందూపురం పట్టణంలోని రైల్వే రోడ్డు విస్తరణలో భాగంగా భవనాలు కోల్పోయిన వారు, ఆ భవనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు సమర్పించిన వెంటనే నష్టపరిహారాన్ని చెల్లిస్తామని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ అంశంపై శుక్రవారం తన ఛాంబర్ లో విలేకరులతో ఆయన మాట్లాడారు. పట్టణాభివృద్ధిలో భాగంగా పురపాలక సంఘం తరఫున మాస్టర్ ప్లాన్ అనుసరించి రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రైల్వే రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా భవనాలు కోల్పోయిన యజమానులకు నష్టపరిహారాన్ని అందిస్తున్నామన్నారు. గడిచిన రెండు నెలల వ్యవధిలో రూ. 32 లక్షలు అందించామన్నారు. ఇందులో చెక్కుల రూపంలో రూ. 10,52,637, సి.ఎఫ్.ఎం. ఎస్ ద్వారా రూ. 20,88,227 నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. మిగిలిన వారు ఎవరైనా ఉంటే వారి భవనాలకు సంబంధించిన డాక్యుమెంట్లను పురపాలక సంఘ కార్యాలయంలో అందించిన వెంటనే నష్టపరిహారం చెల్లిస్తామన్నారు.

# ఇదే స్ఫూర్తితో సకాలంలో పూర్తి చేయండి

## - కార్యదర్శుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



పురపాలక సంఘ వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న వివిధ విభాగాల కార్యదర్శులు ఇదే స్ఫూర్తితో వారికి కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు సూచించారు. పురపాలక సంఘ వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ అధికారులు పెండింగ్ లో ఉన్న 1014 దరఖాస్తులను ఒక్కరోజులో పరిష్కరించడంతో బి.ఎల్.ఓ లను కమిషనర్ అభినందించారు. ఈ విషయంపై శుక్రవారం సాయంత్రం తన చాంబర్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని, ప్రతి కార్యదర్శి అనుకుంటే ప్రతి పని సకాలంలో పూర్తి అవుతుందని చెప్పడానికి నిదర్శనం బిఎల్ఓ లు వారి వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించడమేనన్నారు. ఇది స్ఫూర్తితో ప్రతి కార్యదర్శి వారికి కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం పురపాలక సంఘంలో జరుగుతున్న హౌస్ హెూల్డ్ సర్వే, ఎం.ఎస్.ఎం.ఈ, తదితర సర్వేలు అన్నింటినీ నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సూపర్ వైజర్లు, పాల్గొన్నారు.

# ఆస్తి పంపకంలో అన్యాయంపై మౌన దీక్ష

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆస్తి పంపకాల్లో తమకు అన్యాయం జరిగిందని ఓ మహిళ ఇంటి ముందు బైఠాయించి మౌన దీక్ష చేస్తున్న సంఘటన శుక్రవారం హిందూపురంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి బాధితురాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని మేళాపురం దండు రోడ్డు కంసలి పనిచేసే లక్ష్మీ ప్రసాద్ ఆస్తి విషయాల్లో తమకు రాకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని లక్ష్మీప్రసాద్ సోదరి కుమార్తె వసంత లక్ష్మి అనే మహిళ ఆయన ఇంటి ఎదుట మౌన దీక్షకు బైఠాయించింది. తమ తల్లిదండ్రుల సంపాదించిన ఆస్తిని సక్రమంగా పంపకాలు చేయకుండా మోసం చేస్తున్నారని, మౌన నిరాహార దీక్ష చేపట్టినట్లు ఆమె తెలిపింది. మా అవ్వ, మా అమ్మకు రావాల్సిన ఆస్తిని గతంలో ఇవ్వడం జరిగిందన్నారు, అయితే ఆమెకు చివరి సమయంలో వీరంతా బలవంతంగా ఇంటి నుండి బయటకు నెట్టి ఆస్తిని మొత్తం రాయించుకుని తమకు మోసం చేస్తున్నారని వసంత లక్ష్మి ఆరోపించింది. గత నెల రోజులుగా సక్రమంగా ఆస్తి పంపకాలు చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని, దీంతో నిరాహార దీక్షకు పూనుకున్నట్లు పేర్కొంది. అయితే లక్ష్మీ ప్రసాద్ తన వద్ద డబ్బు ఉందని, రాజకీయ పలుకుబడి ఉందని చెబుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయింది. ఈ విషయంలో తనకు న్యాయం జరిగే వరకూ దీక్షను కొనసాగిస్తానని వసంతలక్ష్మి స్పష్టం చేసింది.

# చోళ సముద్రం గ్రామానికి బెంగళూరు అన్నమ్మ దేవత రాక

## నాలుగు రోజులపాటు అన్నమ్మ మాతకు ప్రత్యేక పూజలు.

## లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ వెల్లడి.

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామానికి బెంగళూరు నగర గ్రామదేవత అన్నమ్మ మాత ఈనెల 15వ తేదీ విచ్చేస్తున్నట్లు రమామణి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు,, లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చోళ సముద్రం కరణం రమానందన్ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈనెల 15వ తేదీన ఆదివారం అన్నమ్మ దేవిని బెంగళూరు నుండి చోళ సముద్రం గ్రామానికి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం ఏడు గంటలకు మేళ తాళాలతో అమ్మవారిని భక్తి గీతాలు పాడుతూ, భజనలు చేస్తూ ఊరేగింపుగా చౌడేశ్వరి దేవి ఆలయానికి తీసుకురావడం జరుగుతుందన్నారు. 16వ తేదీ సోమవారం చోళ సముద్రం గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి 8 గంటలకు అన్నమ్మ దేవిని గ్రామంలో భక్తజన సందోహం మధ్యన భజన కీర్తనలు పాడుతూ ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. 17వ తేదీ మంగళవారం చోళ సముద్రం గ్రామ భక్తులచే అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి నిర్వహించే ప్రత్యేక పూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో రావాలని చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. 18వ తేదీన చోళ సముద్రం ఆడబిడ్డ అయిన అన్నమ్మ మాతకు చోళ సముద్రం గ్రామ మహిళలు ఒడిబియ్యం నింపడం జరుగుతుందన్నారు. అనంతరం అన్నమ్మ మాతను బెంగళూరుకు సాగనంపడం జరుగుతుందని చైర్మన్ రమానందన్ తెలిపారు. ఈ నాలుగు రోజుల పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ భక్తులను ఒక ప్రకటనలో కోరారు.

# విద్యతో పాటు నైతిక విలువలను పెంపొందించాలి-రాష్ట్ర పరిశీలకురాలు కల్పన

ప్రజాభూమి, హిందూపురంటౌన్



విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించేలా ఉపాధ్యాయులు విద్యాబోధన సాగించాలని రాష్ట్ర పరిశీలకురాలు కల్పన సూచించారు. హిందూపురం రూరల్ మండల పరిధిలో ఉన్న బిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఒకటి, రెండు తరగతులకు బోధిస్తున్న ఉపాధ్యాయులకు తెలుగు, ఇంగ్లీష్, గణితంపై 4వ విడత లో జరుగుతున్న శిక్షణా తరగతులను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉపాధ్యాయులు పాఠశాల గదుల్లో విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు, దేశ భక్తులు, స్వాతంత్ర్య సమరయోధుల గురించి వివరించాలన్నారు. చిన్న వయస్సు నుంచే వారిలో దేశ భక్తిని పెంపొందించడం ద్వారా ఫలితాలు వస్తాయన్నారు. వీటితో పాటు మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులకు నిజమైన హీరో, హీరోయిన్లు మీరే అని ఆటల పోటీలు నిర్వహిస్తూ వారికి వివరించాలని సూచించారు. చిన్నారుల అభ్యసన సమయంలో వారి భాషపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి, మంచి భాషను నేర్పించాలని తెలిపారు. గణితంలో కూడా చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని సూచించారు. ఈ శిక్షణలో మండల విద్యాశాఖ అధికారులు హెచ్ గంగప్ప, ఆంజనేయులు నాయక్, శేషాచలం, ఆర్పీలు రాజు, అశ్వతప్ప, శివయ్య తది తరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

## -నందమూరి తారకరత్న మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా భాగస్వాములు కావడం వల్ల ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నందమూరి తారకరత్న మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ను వారు ప్రారంభించారు. తొలుత తారకరత్న మృతి పట్ల మౌనం పాటించి అటు పార్టీ ఇటు చలనచిత్ర రంగంలో తారకరత్న సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, నందమూరి తారకరత్న గుర్తుగా డైనమిక్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. టోర్నమెంట్ విజేతగా నిలిచే జట్టుకు రూ. లక్ష నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉత్తమ బ్యాట్స్ మ్యాన్, ఉత్తమ బౌలర్, ఉత్తమ క్రీడాకారుడు, ఉత్తమ వ్యాల్యూ ప్లేయర్ వంటి అవార్డులను కూడా అందజేయనున్నట్లు తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించడం పట్ల సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ క్రీడలు అభివృద్ధి కోసం ఎన్నో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. స్థానిక ఎంజీఎం క్రీడా మైదానంలో గతంలో నిర్మాణం మధ్యలో ఆగిపోయిన ఇండోర్ స్టేడియంలో త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రీడల వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం కూడా పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రీడలపై అవగాహన పెంచుకొని అభ్యసనం చేయాలన్నారు. క్రీడలపై ఎంతో ఆసక్తి కనబరిచిన తారకరత్న కు గుర్తుగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ తోపాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి తరలిన లేపాక్షి మండల వైకాపా నాయకులు.

ప్రజాభూమి లేపాక్షి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన రైతు పోరుబాట కార్యక్రమానికి లేపాక్షి మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి, మైనారిటీ నాయకులు సయ్యద్ నిసార్ అహమ్మద్ పలు వాహనాల్లో వందలాదిగా వైఖాపా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కలెక్టరేట్ల ముందు నిరసన కార్యక్రమానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. అందులో భాగంగా మండల కేంద్రమైన లేపాక్షి తో పాటు పలు పంచాయతీల నుండి వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో లేపాక్షి కి తరలివచ్చారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి జేజేలు కొడుతూ తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పలు వాహనాల్లో పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు భాస్కర్ రెడ్డి, బషీర్, చరణ్ రెడ్డి, బింగిపల్లి వేణుగోపాల్ రెడ్డి, రామాంజి, నరసప్ప, ఇర్ఫాన్ ,అన్సర్ లతోపాటు అధిక సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పుట్టపర్తికి తరలి వెళ్లారు.

# రాయలసీమ మహాకవిసమ్మేళనం జయప్రదం చేద్దాం

## రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో గోడపత్రాల ఆవిష్కరణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



రాయలసీమ సాంస్కృతికోద్యమంలో భాగంగా “రాయలసీమ రత్నాలు’ పేరున రాయలసీమ ప్రముఖులపై నిర్వహిస్తున్న ఎనిమిదవ రాయలసీమ మహాకవిసమ్మేళనం జయప్రదం చేయాలని “రాయలసీమ సాంస్కృతిక వేదిక” కన్వీనర్ డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు.అనంతపురము యస్.యస్.బి.యన్ కళాశాల ఆడిటోరియంలో ఈ నెల 15వ తేదీ ఆదివారం జరిగే ఈ సమ్మేళనంలో రాయలసీమ ప్రముఖులపై 140 మంది కవులు కవితాగానం చేస్తారని తెలిపారు. రాయలసీమ ప్రజా సాంఘాల ప్రతినిధుల సందేశాలుంటాయి. రాయలసీమ చిత్రలేఖన ప్రదర్శన, పుస్తకాల ప్రదర్శ తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి, మెట్టుపల్లె సుదర్శనరెడ్డిల స్మారకంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొని సీమసాంస్కృతికోద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం గోడపత్రికలను ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు రవికుమార్, నాగశేషారెడ్డి, రాజా హెూన్నూర్, వన్నురుస్వామి, తమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలి

## నో డ్యూస్ సర్టిఫికేట్ ఇవ్వకుండా అధికారుల్ని బెదిరించడం టిడిపి నాయకులు మానుకోవాలి : ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




మండల కేంద్రమైన వేముల తహశీల్దార్ కార్యాల యం వద్ద టిడిపి నాయకులు జర్నలిస్టులపై దాడి చేయడంతో వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి జర్నలిస్టులను పరామర్శించేందుకు వేముల పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. శుక్రవారం కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి జీపులో పులివెందులకు తరలిస్తుండగా పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. వైకాపా నాయకులు పోలీస్ వాహనానికి అడ్డంగా పడుకొని వెళ్లకుండా అడ్డగించారు. పోలీసుల దౌర్జన్యం నశించాలి అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భం గా ఎంపీ అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధం గా నిర్వహించాల్సిన ప్రభుత్వం అధికారులను అడ్డుపెట్టుకుని ఏకపక్షంగా వ్యవహరిస్తుందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని ఆయన ఘాటుగా విమర్శించారు. నో డ్యూస్ సర్టిఫికెట్ ఇవ్వకుండా టిడిపి నాయకులు అన్ని మండలాలలోఅధికారులను బెదిరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల జరపాల్సిన పోలీసులు కూడా వారికే వత్తాసు పలకడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఓడిపోతా మన్న భయంతోనే టిడిపి నాయకులు బెదిరింపు ధోరణికి దిగారు అన్నారు. రాష్ట్రంలో ఇంకా రెడ్ బుక్కు రాజ్యాంగం జరుగుతుందని, ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంద న్నారు. టిడిపి నాయకులు ఓడిపోతారు అన్న భయంతోనే నో డ్యూ సర్టిఫికెట్లు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఇదివరకే కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవోల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఇప్పు టికైనా మించిపోయినది లేదని మా నాయకులకు నో డ్యూస్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సంఘాల ఎన్నికలు సజావుగా జరిగేటట్టు చూడాలని ఆయన కోరారు. వేముల పోలీస్ స్టేషన్ నుండి ఆయన నివాసానికి తరలించి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677